


# పోరు తెలంగాణ
డిజిటల్ తెలుగు దినపత్రిక




కరీంనగర్ సంపుటి : 11 సంచిక : 322 బుధవారం 14-10-2026 ఎడిటర్ : కొండ ప్రవీణ్ కుమార్ పేజీలు : 04 వెల : 04

## ఐటీ అండ.. ఫార్మా దెబ్బ.. నష్టాల్లో ముగిసిన మార్కెట్లు

- లాభాల స్వీకరణతో నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు
- సెన్సెక్స్ 252 పాయింట్లు, నిఫ్టీ 99 పాయింట్లు నష్టం
- ఫార్మా, హెల్త్‌కేర్ షేర్ల అమ్మకాల ఒత్తిడితో సూచీలు పతనం
- మార్కెట్లకు అండగా నిలిచిన ఐటీ షేర్లు



నేడు దేశీయ స్టాక్ మార్కెట్లు నష్టాలతో ముగిశాయి. ఫార్మా, హెల్త్‌కేర్ రంగాల షేర్లలో అమ్మకాల ఒత్తిడి సూచీలను కిందకు లాగగా, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఐటీ) షేర్లలో కొనుగోళ్ల మద్దతు నష్టాలను కొంతమేర పరిమితం చేసింది. వరుస లాభాల తర్వాత ఇన్వెస్టర్లు లాభాల స్వీకరణకు - మిగతా 2 లో

## ఎన్నికల ముందు ఇరాన్‌పై దాడి?.. ట్రంప్, నెతన్యాహు మధ్య రహస్య చర్చలు!

- ఎన్నికల ముందు ఇరాన్‌పై సైనిక చర్యకు ట్రంప్, నెతన్యాహు చర్చలు
- ఇరాన్ అణు కార్యక్రమాన్ని పునరుద్ధరిస్తోందని నెతన్యాహు ఆందోళన
- ముందుకెళ్లండి అని చెప్పి.. సలహాదారులతో మాట్లాడి వెనక్కి తగ్గిన ట్రంప్
- సైనిక చర్యకు అమెరికా రక్షణ మంత్రి మొగ్గు, ఇతర సలహాదారుల వ్యతిరేకత
- ఇరు దేశాల సైనిక బలగాలు అప్రమత్తం, పూర్తిస్థాయిలో సన్నాహాలు



అంతర్జాతీయంగా తీవ్ర ఉద్రిక్తతలకు దారితీసే కీలక పరిణామం ఒకటి తెరపైకి వచ్చింది. అమెరికా, ఇజ్రాయెల్ దేశాల్లో - మిగతా 2 లో

## తెలంగాణను గ్లోబల్ పెట్టుబడులకు
# కేంద్రంగా తీర్చిదిద్దుతాం

- 2047 నాటికి రూ. కాదు.. 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తెలంగాణ
- దేశ జీడీపీలో రాష్ట్ర వాటాను 10 శాతానికి పెంచడమే లక్ష్యం
- మహిళలు, యువత పారిశ్రామికవేత్తలుగా ఎదిగేందుకు ప్రోత్సాహం
- పెట్టుబడిదారులకు పూర్తి సహకారం.. అభివృద్ధే ప్రభుత్వ ప్రధాన ఎజెండా
- తెలంగాణను గ్లోబల్ పెట్టుబడులకు ప్రధాన కేంద్రంగా తీర్చిదిద్దుతాం: సీఎం రేవంత్ రెడ్డి
- 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తెలంగాణ। దేశ జీడీపీలో రాష్ట్ర వాటా 10 శాతానికి పెంపే లక్ష్యం



2లో

హైదరాబాద్:లి తెలంగాణను ప్రపంచ స్థాయి పెట్టుబడులకు గమ్యస్థానంగా

## తెలంగాణలో మరో 22 పబ్లిక్ స్కూళ్లకు సర్కార్ గ్రీన్ సిగ్నల్




తెలంగాణ : రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మార్చేందుకు తెలంగాణ ప్రభుత్వం మరో కీలక ముందడుగు వేసింది. మరో 22 తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ (టీజీపీఎస్) ఏర్పాటుకు అనుమతులు మంజూరు చేసింది. ఈ స్కూళ్లను మోడల్ విద్యాసంస్థలుగా తీర్చిదిద్ది, సమగ్ర మౌలిక వసతులు కల్పించేందుకు రూ.220.70 కోట్ల నిధులను కేటాయించింది. ఈ మేరకు జీవో 187, 188ను విద్యాశాఖ సెక్రెటరీ యోగితారాణా రిలీజ్ చేశారు. ప్రీ-ప్రైమరీ నుంచి 12వ తరగతి వరకు విద్యార్థులకు ఆధునిక వసతులతో కూడిన నాణ్యమైన విద్యను అందించే లక్ష్యంతో ఈ నిర్ణయం తీసుకున్నారు.- మిగతా 2 లో

## రేవంత్ ప్రభుత్వంపై కేటీఆర్ ఫైర్

- కమిషన్ల కోసమే సింగరేణిని దోచుకుంటున్నారు
- వాటాలు తేలకపోవడం వల్లే నైని టెండర్లు రద్దు చేశారని విమర్శ
- సైట్ విజిట్ సర్టిఫికెట్ పేరుతో రూ.10,000 కోట్ల కుంభకోణం జరిగిందన్న కేటీఆర్
- సింగరేణి అక్రమాలపై ఆధారాలతో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి లేఖ రాశామని వెల్లడి



## జర్నలిస్టుల నిర్బంధంపై సుప్రీంకోర్టును ఆశ్రయించిన మీడియా సంఘం



- ఢిల్లీలో పోలీసుల చర్యలను సవాల్ చేస్తూ చీజేపీ× పిటిషన్
- జర్నలిస్టుల రాజ్యాంగ హక్కులకు భంగం కలుగుతోందని ఆరోపణ
- గుర్తింపు కార్డు చూపించినా అదుపులోకి తీసుకున్నారని పిటిషన్‌లో ప్రస్తావన
- రెండు రోజుల్లో 35 మంది జర్నలిస్టుల నిర్బంధం.. జూజీ నివేదిక ప్రస్తావన
- నిరసనల సమయంలో వార్తా సేకరణకు రక్షణ కల్పించాలని విజ్ఞప్తి

జర్నలిస్టుల నిర్బంధంపై సుప్రీంకోర్టును- మిగతా 2 లో

## సర్ పై సుప్రీంకోర్టులో ఒవైసీ పిటిషన్



- ఎన్నికల సంఘంపై సుప్రీంకోర్టుకు వెళ్లిన అసదుద్దీన్ ఒవైసీ
- నిబంధనలు పాటించకుండా ఓట్లను తొలగిస్తున్నారని ఆరోపణ
- ఈ ప్రక్రియపై స్టే విధించాలని కోర్టుకు విజ్ఞప్తి

ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ - మిగతా 2 లో

# కరెంట్ కోతలపై రేవంత్ రెడ్డి ఉగ్రరూపం

- అధికారులకు తీవ్ర హెచ్చరిక
- పదేపదే చెప్పినా పరిస్థితి మారలేదని అధికారులపై అసహనం
- నిర్లక్ష్యం చేస్తే స్పెషల్ చీఫ్ సెక్రటరీ, జెన్కో సీఎండీని సస్పెండ్ చేస్తానని హెచ్చరిక
- రాష్ట్రంలో పెట్టుబడుల అవకాశాలపై యూకే మేయర్ల బృందంతో సీఎం చర్చలు
- ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్‌కు హాజరు కావాలని ఆహ్వానం


2లో

తెలంగాణలో తరచూ తలెత్తుతున్న విద్యుత్ అంతరాయాలపై ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యుత్ శాఖ ఉన్నతాధికారుల పనితీరుపై ఆయన

## షార్జాలో భారతీయుడికి జాక్‌పాట్ లాటరీలో రూ. 13 కోట్లు!



- షార్జాలో నివసిస్తున్న భారతీయుడికి బంపర్ లాటరీ
- యూఏఈ లాటరీలో రూ. 13 కోట్ల రెండో బహుమతి గెలుపు
- ఆన్‌లైన్‌లో కొనుగోలు చేసిన టికెట్‌తో మారిన కిషోర్ అదృష్టం
- మొదట వార్త చూసి నమ్మలేకపోయానన్న విజేత
- ఈ డ్రాలో మొదటి బహుమతి ఎవరికీ దక్కలేదు- మిగతా 2 లో

## జగన్ అక్రమాస్తుల కేసులపై కీలక పరిణామం



- జగన్ ఈడీ కేసులపైనా ఇక రోజువారీ విచారణ
- విచారణ వేగవంతం చేయాలని సీబీఐ కోర్టు నిర్ణయం
- జగన్‌తో పాటు 70 మంది నిందితుల వ్యక్తిగత విచారణ
- పదేళ్లుగా పెండింగ్‌లో ఉన్న 9 ఈడీ ఛార్జిషీట్లు- మిగతా 2 లో

## తీహార్ జైలుకు వెళ్లిన సీజేపీ నేతలకు బాసటగా రాహుల్ గాంధీ

- జంతర్ మంతర్ వద్ద నిరసన తెలిపిన సీజేపీ నేతలకు ఐదు రోజుల జ్యుడీషియల్ కస్టడీ
- అరెస్టులను తీవ్రంగా ఖండించిన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ
- త్రివర్ణ పతాకాన్ని ఎగరేయడం నేరం కాదని వ్యాఖ్య


2లో

ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద నిరసన తెలిపినందుకు అరెస్టయిన కాక్‌రోచ్ జనతా పార్టీ (జబ్రీ) నేతలకు ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ మద్దతుగా నిలిచారు. శాంతియుతంగా నిరసన తెలుపుతూ జాతీయ జెండాను ఎగురవేయడం నేరం కాదని, ఇందుకోసం యువతను జైల్లో పెట్టడం పిరికిపంద చర్య అని ఆయన తీవ్రంగా విమర్శించారు. చీఫ్ ఎలక్షన్ కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ... నిరసన ప్రదేశం కాదని ఇటీవల ప్రకటించిన జంతర్ మంతర్‌లోకి ప్రవేశించారనే ఆరోపణలపై సీజేపీ నేతలు సౌరవ్ దాస్, అశుతోష్ రాంకాలను పోలీసులు నిన్న అదుపులోకి తీసుకున్నారు. ఈ ఉదయం వారిని కోర్టులో హాజరుపరచగా... న్యాయస్థానం వారికి ఐదు రోజుల జ్యుడీషియల్ కస్టడీ విధించింది. గతంలో ఒకసారి

## ఐటీ అండ.. ఫార్మా దెబ్బ.. నష్టాల్లో ముగిసిన మార్కెట్లు

మొదటిపేజీ తరువాయి - మొగ్గు చూపడంతో మార్కెట్లు ఒడుదొడుకులకు లోనయ్యాయి. ట్రేడింగ్ ముగిసే సమయానికి బీఎస్ఈ సెన్సెక్స్ 251.89 పాయింట్లు (0.34%) నష్టపోయి 72,781.89 వద్ద స్థిరపడింది. అదేవిధంగా ఎన్ఎస్ఈ నిఫ్టీ 99.25 పాయింట్లు (0.44%) క్షీణించి 22,622.70 వద్ద ముగిసింది. నిఫ్టీ కీలకమైన 22,650 స్థాయికి దిగువన ముగియడం గమనార్హం. సెన్సెక్స్ 30 షేర్లలో ఇన్ఫోసిస్, టెక్ మహీంద్రా, టీసీఎస్, హిందుస్థాన్ యూనిలీవర్, ఎన్టీపీసీ వంటివి ప్రధానంగా లాభపడ్డాయి. మరోవైపు, బజాజ్ ఫైనాన్స్, మహీంద్రా అండ్ మహీంద్రా, బజాజ్ ఫిన్‌సర్వ్, ఐసీఐసీఐ బ్యాంక్ షేర్లు నష్టపోయి సూచీపై ఒత్తిడి పెంచాయి. నిఫ్టీలో శ్రీరామ్ ఫైనాన్స్, హెచ్‌డీఎఫ్‌సీ లైఫ్, బజాజ్ ఫైనాన్స్ టాప్ లూజర్లుగా నిలిచాయి. రంగాల వారీగా చూస్తే.. నిఫ్టీ ఫార్మా, నిఫ్టీ హెల్త్‌కేర్ సూచీలు అత్యధికంగా నష్టపోయాయి. అయితే, నిఫ్టీ ఐటీ ఇండెక్స్ లాభాలతో ముగిసి మార్కెట్లకు కొంత అండగా నిలిచింది. ప్రధాన సూచీలతో పాటు బ్రాడర్ మార్కెట్లు కూడా బలహీనపడ్డాయి. నిఫ్టీ మిడ్‌క్యాప్ 100 ఇండెక్స్ 0.08%, స్మాల్‌క్యాప్ ఇండెక్స్ 0.32% మేర నష్టపోయాయి.

## జర్నలిస్టుల నిర్బంధంపై సుప్రీంకోర్టును ఆశ్రయించిన మీడియా సంఘం

మొదటిపేజీ తరువాయి - ఆశ్రయించిన మీడియా సంఘం! ఢిల్లీలో జర్నలిస్టులపై పోలీసుల చర్యలను సవాల్ చేస్తూ పిటిషన్ ఢిల్లీలో నిరసన కార్యక్రమాలను కవర్ చేస్తున్న జర్నలిస్టులను నిర్బంధించడం, భౌతికంగా బలవంతంగా అదుపులోకి తీసుకోవడం, అక్కడి నుంచి బలవంతంగా తరలించడం వంటి చర్యలు రాజ్యాంగ హక్కుల ఉల్లంఘనకు దారితీస్తున్నాయని ఆరోపిస్తూ నెట్‌వర్క్ ఆఫ్ విమెన్ ఇన్ మీడియా, ఇండియా (చీఔవీ×) సుప్రీంకోర్టును ఆశ్రయించింది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 32 కింద పిటిషన్ దాఖలు చేసింది. జర్నలిస్టులపై పోలీసుల చర్యలు రాజ్యాంగంలోని ఆర్టికల్ 14, 19(1)(ఋ), 19(1)(ం), 21లను ఉల్లంఘిస్తున్నాయని పిటిషన్‌లో పేర్కొంది. స్వతంత్రంగా వార్తలు సేకరించే జర్నలిస్టులకు రక్షణ కల్పించాలని కోరింది. సీనియర్ జర్నలిస్టు పరంజోయ్ గుహా ఠాకుర్తా అక్టోబర్ 10న తన ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో (ూ×దీ) గుర్తింపు కార్డును చూపించినప్పటికీ పోలీసులు తనను అదుపులోకి తీసుకున్నారని పిటిషన్‌లో ప్రస్తావించారు. తన నిర్బంధానికి గల కారణాలు తెలియజేయలేదని, సంబంధిత పత్రాలు కూడా అందించలేదని ఆయన పేర్కొన్నట్లు వివరించారు. మరోవైపు, ఢిల్లీలో రెండు రోజుల వ్యవధిలో కనీసం 35 మంది జర్నలిస్టులను నిర్బంధించినట్లు కమిటీ టు ప్రొటెక్ట్ జర్నలిస్ట్స్ (జూజీ) నివేదికను కూడా పిటిషన్‌లో ప్రస్తావించారు. నిరసనల సమయంలో వార్తా సేకరణ చేసే జర్నలిస్టుల హక్కులను పరిరక్షించేందుకు సుప్రీంకోర్టు జోక్యం చేసుకోవాలని మీడియా సంఘం కోరింది.

## రేవంత్ ప్రభుత్వంపై కేటీఆర్ ఫైర్

మొదటిపేజీ తరువాయి - రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం కమిషన్ల కోసం సింగరేణి సంస్థను పంచుకొని దోచుకుంటోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టి.రామారావు (కేటీఆర్) ఆరోపించారు. సింగరేణిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఏమాత్రం శ్రద్ధ లేదని, ఆయన పాలనలో సంస్థ భ్రష్టుపట్టిపోతోందని విమర్శించారు. పెద్దపల్లి జిల్లా గోదావరిఖనిలో అక్టోబర్ 14న బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన 'సింగరేణి కార్మిక గర్జన' సభలో ఆయన ప్రసంగించారు. కమిషన్ల లెక్కలు తేలకపోవడం వల్లే నైని టెండర్లను ప్రభుత్వం రద్దు చేసిందని కేటీఆర్ ఆరోపించారు. నైని కుంభకోణాన్ని ఆపి రూ.30,000 కోట్లు ఆదా చేశామని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి చెప్పడాన్ని ప్రస్తావిస్తూ.. ప్రభుత్వ పెద్దల మధ్య వాటాలు తేలనప్పుడే ఇలాంటి కుంభకోణాలు బయటకు వస్తాయని ఎద్దేవా చేశారు. 'సైట్ విజిట్ సర్టిఫికెట్' అనే కొత్త నిబంధన పేరుతో సింగరేణిలో సుమారు రూ.10,000 కోట్ల భారీ కుంభకోణం జరుగుతోందని కేటీఆర్ సంచలన ఆరోపణ చేశారు. దీనితో పాటు సోలార్, జిలెటిన్ స్టిక్స్ కొనుగోళ్లు, మరో నాలుగైదు అంశాల్లోనూ పెద్ద ఎత్తున అక్రమాలు జరుగుతున్నాయని దుయ్యబట్టారు. సింగరేణి కార్మికుల జీవితాలను నాశనం చేస్తున్న ఈ అక్రమాలపై ఆధారాలతో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి లేఖ రాశామని కేటీఆర్ వెల్లడించారు. ఇప్పటికే సింగరేణిలో జరుగుతున్న దోపిడీపై చర్యలు తీసుకోవాలని కిషన్ రెడ్డి సైతం ముఖ్యమంత్రికి లేఖ రాసిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు. అధికార పార్టీ నేతలు ఒకరినొకరు కాపాడుకుంటూ, కమిషన్ల కోసం సింగరేణిని కొల్లగొడుతున్నారని ఆయన మండిపడ్డారు. సింగరేణిలో జరుగుతున్న అవకతవకలపై బీఆర్ఎస్ చేస్తున్న పోరాటంలో భాగంగానే ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి.

## సర్ పై సుప్రీంకోర్టులో ఒవైసీ పిటిషన్

మొదటిపేజీ తరువాయి - సుప్రీంకోర్టును ఆశ్రయించారు. దేశవ్యాప్తంగా ఎన్నికల సంఘం (ఈసీ) చేపట్టిన ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (ూ×=) ప్రక్రియను ఆయన తన పిటిషన్‌లో సవాల్ చేశారు. నిబంధనలకు విరుద్ధంగా, ఎలాంటి సరైన ప్రక్రియ పాటించకుండా పెద్ద ఎత్తున ఓటర్లను జాబితా నుంచి తొలగిస్తున్నారని ఆయన తన పిటిషన్‌లో తీవ్ర ఆరోపణలు చేశారు. ఒవైసీ తరఫున న్యాయవాది నిజాముద్దీన్ పాషా వాదనలు వినిపించారు. ఈ అంశంపై దాఖలైన ఇతర పిటిషన్లతో కలిపి తమ పిటిషన్‌ను కూడా గురువారం విచారణకు స్వీకరించాలని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనాన్ని కోరారు. ఈ అభ్యర్థనను పరిశీలిస్తామని, సంబంధిత కేసులతో కలిపి విచారణ జాబితాలో చేర్చే అంశాన్ని చూస్తామని సీజేఐ తెలిపారు. ప్రస్తుతం కొనసాగుతున్న ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియపై తక్షణమే స్టే విధించాలని ఒవైసీ తన పిటిషన్‌లో కోరారు. ముఖ్యంగా ఫారం-6 దరఖాస్తులకు సంబంధించి మ్యాపింగ్ వంటి నిబంధనలు ఓటర్లకు భారంగా ఉన్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికే కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ సహా పలువురు ప్రతిపక్ష నేతలు ఇదే అంశంపై సుప్రీంకోర్టులో పిటిషన్లు దాఖలు చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఒవైసీ పిటిషన్‌కు ప్రాధాన్యత ఏర్పడింది. ఈ పిటిషన్లన్నింటినీ కలిపి సుప్రీంకోర్టు రేపు విచారించనుంది.

## కరెంట్ కోతలపై రేవంత్ రెడ్డి ఉగ్రరూపం

మొదటిపేజీ తరువాయి - నిప్పులు చెరిగారు. ఎన్నిసార్లు ఆదేశాలు ఇచ్చినా పరిస్థితిలో మార్పు రాకపోవడంపై తీవ్ర అసహనం వ్యక్తం చేసిన సీఎం, అధికారులు తమ తీరు మార్చుకోకపోతే కఠిన చర్యలు తప్పవని, ఉన్నతస్థాయి అధికారులను సస్పెండ్ చేయడానికి కూడా వెనుకాడబోనని గట్టి హెచ్చరిక జారీ చేశారు. బుధవారం విద్యుత్ సరఫరా పరిస్థితిపై సమీక్షించిన సీఎం రేవంత్ రెడ్డి, అధికారుల నిర్లక్ష్యంపై మండిపడ్డారు. భవిష్యత్తులో విద్యుత్ కొరత ఏర్పడే ప్రమాదం ఉన్నప్పటికీ, ఉత్పత్తిని పెంచేందుకు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. నైనీ, మహానది నుంచి బొగ్గు సరఫరాకు పూర్తిస్థాయిలో లింకేజీలు ఉన్నప్పటికీ, విద్యుత్ ఉత్పత్తి ఆశించిన స్థాయిలో ఎందుకు జరగడం లేదని నిలదీశారు. "పదేపదే చెప్పినా మీలో చలనం రావడం లేదు. ప్రజలు ఇబ్బందులు పడుతుంటే చూస్తూ ఊరుకోవాలా? ఇదే నిర్లక్ష్యం కొనసాగితే ప్రత్యేక ప్రధాన కార్యదర్శి (స్పెషల్ చీఫ్ సెక్రటరీ), జెన్‌కో సీఎండీ సహా ఎవరినీ వదిలిపెట్టే ప్రసక్తే లేదు" అని తీవ్ర స్వరంతో హెచ్చరించారు. విద్యుత్ కోతలకు గల కారణాలపై తక్షణమే నివేదిక ఇవ్వాలని, సరఫరాను సాధారణ స్థితికి తెచ్చేందుకు యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టాలని ఆయన ఆదేశించారు.

**యూకే మేయర్లతో సీఎం భేటీ**

అంతకుముందు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని యునైటెడ్ కింగ్‌డమ్ (యూకే) మేయర్ల ప్రతినిధి బృందం కలిసింది. ఈ సమావేశంలో తెలంగాణలో పెట్టుబడుల అవకాశాలపై విస్తృతంగా చర్చించారు. ముఖ్యంగా హెల్త్‌కేర్, డిజిటల్ టెక్నాలజీ, రక్షణ, ఏరోస్పేస్, టెక్స్‌టైల్స్, పరిశోధన, తయారీ రంగాల్లో పెట్టుబడులకు గల అవకాశాలను సీఎం వారికి వివరించారు. రాష్ట్రంలో నైపుణ్యం కలిగిన మానవ వనరులు, వ్యాపార అనుకూల వాతావరణం ఉన్నాయని తెలిపారు. ఈ సందర్భంగా "యూకే-ఇండియా సీఈటీఏ అండ్ రీజనల్ సినర్జీస్" అనే అంశంపై యూకే-ఇండియా బిజినెస్ కౌన్సిల్ రూపొందించిన నివేదికను సీఎం ఆవిష్కరించారు. అనంతరం, డిసెంబర్ 7 నుంచి 9 వరకు భారత్ ఫ్యూచర్ సిటీలో జరగనున్న "ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్ 2026"కు హాజరు కావాల్సిందిగా యూకే ప్రతినిధులను ఆయన సాదరంగా ఆహ్వానించారు.

## షార్జాలో భారతీయుడికి జాక్‌పాట్.. లాటరీలో రూ. 13 కోట్లు!

మొదటిపేజీ తరువాయి - యూఏఈలోని షార్జాలో నివసిస్తున్న కిషోర్ అనే ప్రవాస భారతీయుడిని అదృష్టం వరించింది. ఆయన ఏకంగా 5 మిలియన్ దిర్హమ్‌ల (సుమారు రూ. 13 కోట్లు) లాటరీ గెలుచుకున్నారు. యూఏఈ లాటరీలో రెండో బహుమతిని ఆయన సొంతం చేసుకున్నారు. వివరాల్లోకి వెళితే.. అక్టోబర్ 3న యూఏఈ లాటరీ నిర్వాహకులు డ్రా తీశారు. ఈ డ్రాలో కిషోర్ కొనుగోలు చేసిన టికెట్‌కు రెండో బహుమతి దక్కింది. ఆయన అధికారిక వెబ్‌సైట్ ద్వారా 50 దిర్హమ్‌లు (సుమారు రూ. 1300) వెచ్చించి ఈ టికెట్‌ను కొనుగోలు చేశారు. లాటరీ ఫలితాలు వెలువడిన తర్వాత, విజేతల జాబితాలో తన పేరు చూసి మొదట నమ్మలేకపోయానని కిషోర్ తెలిపారు. ఆ తర్వాత తన వద్ద ఉన్న టికెట్ నంబర్‌తో సరిచూసుకుని, విజేతను తానేనని నిర్ధారించుకున్నట్లు ఆనందం వ్యక్తం చేశారు. ఈ లాటరీ డ్రాలో 30 మిలియన్ దిర్హమ్‌ల (సుమారు రూ. 78 కోట్లు) భారీ జాక్‌పాట్‌ను ఎవరూ గెలుచుకోలేదని నిర్వాహకులు తెలిపారు. కిషోర్ లాటరీ గెలిచిన విషయాన్ని యూఏఈ లాటరీ నిర్వాహకులు అధికారికంగా ప్రకటించారు. ఒక్క లాటరీ టికెట్‌తో రాత్రికి రాత్రే కోటీశ్వరుడైన కిషోర్‌కు అభినందనలు వెల్లువెత్తుతున్నాయి.

## ఎన్నికల ముందు ఇరాన్‌పై దాడి?.. ట్రంప్, నెతన్యాహు మధ్య రహస్య చర్చలు!



మొదటిపేజీ తరువాయి - ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ఇరాన్‌పై కొత్తగా సైనిక చర్య చేపట్టే అంశంపై ఇరు దేశాల నేతలు చర్చించినట్లు విశ్వసనీయ వర్గాల కథనాలు వెల్లడిస్తున్నాయి. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ఇజ్రాయెల్ ప్రధానమంత్రి బెంజమిన్ నెతన్యాహు మధ్య గత వారం ఈ కీలక సంభాషణలు జరిగినట్లు పలువురు అధికారులు తెలిపారు. ఈ పరిణామం మధ్యప్రాచ్యంలో మరోసారి యుద్ధ మేఘాలను కమ్ముకునేలా చేస్తోంది. ఇజ్రాయెల్ నిఘా వర్గాల సమాచారం ప్రకారం, ఇరాన్ తన అణు కార్యక్రమానికి సంబంధించిన కొన్ని భాగాలను పునరుద్ధరించే ప్రయత్నాల్లో ఉందని నెతన్యాహు, ట్రంప్‌కు వివరించినట్లు తెలుస్తోంది. ముఖ్యంగా 'పికాక్స్ మౌంటెన్' వంటి ప్రదేశాల్లో అనుమానాస్పద కార్యకలాపాలు జరుగుతున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. సైనిక చర్యను పునఃప్రారంభించేందుకు నెతన్యాహు తీవ్ర ఆసక్తి చూపారని, దీనిపై ముందుకు వెళ్లేందుకు సిద్ధంగా ఉండాలని ట్రంప్ ఆయనకు చెప్పినట్లు ఒక అమెరికా అధికారి పేర్కొన్నారు. అయితే, ట్రంప్ దీనిపై ఎటువంటి కచ్చితమైన హామీ ఇవ్వలేదని సమాచారం. మొదట ఈ ఆలోచనకు ట్రంప్ సానుకూలంగా ఉన్నప్పటికీ, తన సలహాదారులతో సంప్రదించిన తర్వాత వెనక్కి తగ్గినట్లు తెలుస్తోంది. అమెరికా రక్షణ మంత్రి పీట్ హెగ్సెత్, సెంట్రల్ కమాండ్ నాయకత్వం సైనిక చర్యకు మొగ్గు చూపగా, ట్రంప్ సలహాదారుల్లో మెజారిటీ సభ్యులు మాత్రం ప్రస్తుతానికి ఆర్థిక ఆంక్షల ఒత్తిడిని కొనసాగించడమే మేలని సూచించినట్లు సమాచారం. అమెరికా మధ్యంతర ఎన్నికలకు ముందు ఇరాన్‌పై దాడి చేయబోమని ట్రంప్ బహిరంగంగా ప్రకటించడానికి ముందే ఈ చర్చలు జరగడం గమనార్హం. ఈ పరిణామం రాజకీయంగానూ ప్రాధాన్యం సంతరించుకుంది. ఇజ్రాయెల్‌లో అక్టోబర్ 27న, అమెరికాలో నవంబర్ 3న మధ్యంతర ఎన్నికలు జరగనున్నాయి. ఇలాంటి సమయంలో ఇరాన్‌పై భారీ సైనిక చర్యకు దిగితే, అది రెండు దేశాల ఎన్నికల్లోనూ ప్రధాన ప్రచారాంశంగా మారే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో ఇరు దేశాల వైఖరిపై తీవ్ర ఉత్కంఠ నెలకొంది. అయితే, ఈ వార్తలను వైట్‌హౌస్ ఖండించింది. మధ్యంతర ఎన్నికలకు ముందు ఇరాన్‌పై ఎటువంటి దాడి ఉండదని అధ్యక్షుడు స్పష్టం చేశారని, యుద్ధాన్ని పునరుద్ధరించే అంశంపై నేతలు చర్చించలేదని పేర్కొంది. మరోవైపు, నెతన్యాహు కార్యాలయం స్పందిస్తూ.. ట్రంప్‌తో నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నామని ధ్రువీకరించింది. కానీ, చర్చల సారాంశంపై వ్యాఖ్యానించేందుకు నిరాకరించింది. ఏది ఏమైనప్పటికీ, భవిష్యత్తులో అధ్యక్షుడి నుంచి ఆదేశాలు వస్తే వెంటనే స్పందించేందుకు ఇజ్రాయెల్ సైన్యం, అమెరికా సెంట్రల్ కమాండ్ పూర్తిస్థాయిలో సన్నాహాలు పూర్తిచేసి అప్రమత్తంగా ఉన్నట్లు తెలుస్తోంది.

## నా లక్ష్యం 100 ఎఫ్ఐఆర్‌లు.. వాటిని మెడల్స్ గా భావిస్తా



కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, తన లక్ష్యం 100 ఎఫ్ఐఆర్‌లు అని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఎన్ని ఎఫ్ఐఆర్ లు నమోదు చేసుకున్నా తానేమీ వెనుకంజ వేయబోనని, ఆ కేసులను మెడల్స్ గా భావిస్తానని అన్నారు. సీఈసీ పదవికి జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాల్సిందేని పునరుద్ఘాటించారు. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఆధ్వర్యంలో నేడు జన్‌పథ్‌లోని సాగర్ రత్న రెస్టారెంట్‌లో విపక్ష ఎంపీల భోజన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఖర్గే మాట్లాడుతూ.. దేశంలో ప్రజాస్వామ్యాన్ని నాశనం చేస్తున్నారని, 'ఓట్ల దొంగతనం' అంశాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్తామని స్పష్టం చేశారు. ఇదే సమావేశంలో ఆర్జేడీ ఎంపీ మనోజ్ ఝా మాట్లాడుతూ.. 'ఇది లంచ్ మాత్రమే కాదు, ఒక లాంచ్ కూడా కావచ్చు' అని చమత్కరించారు. కాగా, మంవారం 'ఓట్ల దొంగతనం' జరిగిందంటూ చీఫ్ ఎలక్షన్ కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ నిన్న విపక్ష ఎంపీలు ఎన్నికల సంఘం కార్యాలయానికి ర్యాలీగా వెళ్లేందుకు ప్రయత్నించారు. పోలీసులు వారిని అడ్డుకోవడంతో రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ వాద్రా సహా పలువురు నేతలు ఆకాశవాణి భవన్‌లోకి ప్రవేశించి సుమారు 8 గంటల పాటు బైఠాయించారు. అనుమతి లేకుండా భవనంలోకి ప్రవేశించినందుకు పోలీసులు వారిపై ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. ఈ ఎఫ్ఐఆర్‌పై స్పందిస్తూ రాహుల్ గాంధీ, "నాపై ఇప్పటికే 45 ఎఫ్ఐఆర్‌లు ఉన్నాయి. నా లక్ష్యం 100" అని తేలికగా వ్యాఖ్యానించారు. భోజన భేటీ అనంతరం, ఎంపీలందరూ జంతర్ మంతర్ వద్ద నిరసన తెలిపేందుకు సిద్ధంగా ఉన్న బస్సుల్లో బయలుదేరారు. మోదీ, అమిత్ షా, మోహన్ భగవత్, జ్ఞానేశ్ కుమార్ కలిసి ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని రాహుల్ ఆరోపించారు. ఈ పరిణామాల నేపథ్యంలో, పోలీసులు జంతర్ మంతర్, ఎన్నికల సంఘం కార్యాలయం వైపు వెళ్లే మార్గాల్లో భారీగా బారికేడ్లు ఏర్పాటు చేసి భద్రతను కట్టుదిట్టం చేశారు.

## తెలంగాణను గ్లోబల్ పెట్టుబడులకు కేంద్రంగా తీర్చిదిద్దుతాం: సీఎం రేవంత్ రెడ్డి

మొదటిపేజీ తరువాయి - తీర్చిదిద్దడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. హైదరాబాద్‌లో బుధవారం జరిగిన సమాఖ్య ఛాంబర్ ఆఫ్ కామర్స్ గ్లోబల్ సమ్మిట్‌లో పాల్గొన్న ఆయన, 'తెలంగాణ రైజింగ్--2047' విజన్ డాక్యుమెంట్ లక్ష్యాలను వివరించారు. రాష్ట్రాన్ని 2034 నాటికి ఒక ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా, 2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా అభివృద్ధి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు సీఎం తెలిపారు. ప్రస్తుతం దేశ జీడీపీలో తెలంగాణ వాటా సుమారు 5 శాతంగా ఉందని, దానిని 10 శాతానికి పెంచేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు.

### CURE, PURE, RARE ప్రాంతాల అభివృద్ధి

రాష్ట్ర సమగ్రాభివృద్ధి కోసం తెలంగాణను మూడు ప్రధాన ప్రాంతాలుగా విభజించి అభివృద్ధి చేయాలని ప్రభుత్వం ప్రణాళికలు రూపొందించిందని రేవంత్ రెడ్డి వివరించారు.

జఖ=జు:లి హైదరాబాద్ ఔటర్ రింగ్ రోడ్డు పరిధిలోని ప్రాంతాన్ని ఐటీ, సేవారంగం, అత్యాధునిక సాంకేతికత, ఆవిష్కరణలకు కేంద్రంగా అభివృద్ధి చేయనున్నారు.

ూఖ=జు:లి ఔటర్ రింగ్ రోడ్డు, రీజినల్ రింగ్ రోడ్డు మధ్యనున్న ప్రాంతంలో తయారీ పరిశ్రమలు, పారిశ్రామిక పార్కులు, లాజిస్టిక్స్ రంగాలకు ప్రాధాన్యం ఇవ్వనున్నారు.

=ూ=జు:లి గ్రామీణ వ్యవసాయ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడమే లక్ష్యంగా వ్యవసాయం, ఆహార శుద్ధి పరిశ్రమలు, వ్యవసాయ ఆధారిత పరిశ్రమలు, గ్రామీణ ఉపాధి అవకాశాలను పెంచనున్నారు.

**పెట్టుబడిదారులకు పూర్తి భరోసా**

తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చే పారిశ్రామికవేత్తలకు ప్రభుత్వం అవసరమైన సహకారం, రక్షణ కల్పిస్తుందని సీఎం హామీ ఇచ్చారు. పెట్టుబడిదారులకు అనుకూలమైన విధానాలతో రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధిని వేగవంతం చేస్తామని తెలిపారు. స్థానిక పారిశ్రామికవేత్తలు కూడా నూతన పారిశ్రామిక విధానంలో భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఇప్పటివరకు చాలామంది స్థానిక పెట్టుబడిదారులు కార్పొరేట్ సంస్థలకు సేవలు అందించే రంగాలపై దృష్టి సారించారని పేర్కొంటూ, ఇకపై మన ప్రాంతానికి చెందిన పారిశ్రామికవేత్తలు స్వయంగా పెట్టుబడులు పెట్టి అంతర్జాతీయ స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.



**అభివృద్ధే ప్రధాన ఎజెండా**

2047 నాటికి భారత్ స్వాతంత్ర్యం సాధించి వందేళ్లు పూర్తిచేసుకోనుందని సీఎం గుర్తుచేశారు. అప్పటికి దేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దాలన్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 'వికసిత్ భారత్--2047' లక్ష్యాన్ని సాధించడంలో రాష్ట్రాల సహకారం కీలకమని అన్నారు. రాజకీయాలు ఎన్నికల సమయంలో మాత్రమే ఉండాలని, మిగతా సమయంలో అభివృద్ధిపైనే ప్రధానంగా దృష్టి పెట్టాలని అభిప్రాయపడ్డారు. సుమారు 400 ఏళ్ల చరిత్ర కలిగిన చార్మినార్ హైదరాబాద్‌కు గుర్తింపుగా నిలిచిందని, అనంతరం హైటెక్ సిటీ ప్రపంచ పెట్టుబడులకు మరో కీలక కేంద్రంగా అవతరించిందని సీఎం పేర్కొన్నారు. ఇదే తరహాలో తెలంగాణను మరింత అభివృద్ధి చేసి అంతర్జాతీయ పెట్టుబడులను ఆకర్షించాలన్నది ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు.

**మహిళా సాధికారతకు ప్రాధాన్యం**

మహిళల ఆర్థిక స్వావలంబనకు తమ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని రేవంత్ రెడ్డి తెలిపారు. మహిళలకు రూ.61,000 కోట్ల బ్యాంకు లింకేజీ రుణాలు అందించామని పేర్కొన్నారు. మహిళలు ఆర్టీసీ బస్సుల యజమానులుగా, పెట్రోల్ బంకుల నిర్వహకులుగా, సౌర విద్యుత్ ప్లాంట్లలో భాగస్వాములుగా ఎదిగేందుకు చర్యలు తీసుకున్నట్లు వివరించారు. దేశ ఆర్థిక వ్యవస్థను మరింత బలోపేతం చేసేందుకు మహిళలు, యువత పారిశ్రామికవేత్తలుగా ఎదిగేలా ప్రోత్సహించాలని సమాఖ్య ఛాంబర్ ఆఫ్ కామర్స్‌కు సీఎం విజ్ఞప్తి చేశారు.

**యువతకు స్ఫూర్తిగా**

**విజయగాథలు**

పూర్వం వస్తు మార్పిడి విధానం నుంచి నేటి ఆధునిక వ్యాపార పద్ధతుల వరకు వాణిజ్య రంగం అనేక మార్పులకు లోనైందని సీఎం పేర్కొన్నారు. ఈ మార్పులను అర్థం చేసుకుంటూ కొత్త వ్యాపార విధానాలను అనుసరించడంలో ఛాంబర్ ఆఫ్ కామర్స్ కీలక పాత్ర పోషించాలని సూచించారు. మున్నూరు కాపు సామాజిక వర్గానికి చెందిన పలువురు సినీ, రాజకీయ రంగాల్లో వివిధ స్థాయిల్లో రాణిస్తూ ఉన్నత స్థానాలకు చేరుకున్నారని సీఎం ప్రస్తావించారు. ఇలాంటి విజయగాథలను నమోదు చేసి, భవిష్యత్ తరాలకు అందించాలని ఛాంబర్ ప్రతినిధులకు సూచించారు. కొత్త తరం అభివృద్ధికి, పారిశ్రామిక రంగ విస్తరణకు వేదికగా గ్లోబల్ సమ్మిట్‌ను నిర్వహించిన నిర్వాహకులను సీఎం రేవంత్ రెడ్డి అభినందించారు తెలంగాణ రైజింగ్--2047 లక్ష్యాల సాధనలో ప్రభుత్వం, పారిశ్రామికవేత్తలు, స్థానిక వ్యాపారులు, మహిళలు, యువత కలిసి ముందుకు సాగాలని సీఎం పిలుపునిచ్చారు.

## జగన్ అక్రమాస్తుల కేసులపై కీలక పరిణామం



మొదటిపేజీ తరువాయి - మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి సంబంధించిన అక్రమాస్తుల కేసుల్లో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఆయనపై ఉన్న సీబీఐ కేసులతో పాటు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) కేసులను కూడా రోజువారీగా విచారించాలని సీబీఐ కోర్టు నిర్ణయించింది. ఈ నిర్ణయంతో పదేళ్లుగా పెండింగ్‌లో ఉన్న కేసుల విచారణ వేగవంతం కానుంది. ఈ కేసుల్లో జగన్‌తో పాటు మరో 70 మంది నిందితులను వ్యక్తిగతంగా విచారించాలని న్యాయస్థానం నిర్ణయం తీసుకుంది. జగన్‌పై దాదాపు దశాబ్దకాలంగా 9 ఈడీ ఛార్జిషీట్లు న్యాయస్థానంలో పెండింగ్‌లో ఉన్నాయి. వీటిపై విచారణను వేగవంతం చేయాలని కోరుతూ ఈడీ అధికారులు ఇప్పటికే తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. సీబీఐ కోర్టులో నిందితులు దాఖలు చేసుకున్న డిశ్చార్జ్ పిటిషన్లపై తీర్పులు రాకపోవడంతో కేసుల విచారణ ముందుకు సాగడం లేదని ఈడీ తన పిటిషన్‌లో పేర్కొంది. ఈడీతో పాటు మాజీ మంత్రి హరిరామజోగయ్య, మరికొందరు కూడా విచారణను వేగవంతం చేయాలని కోరుతూ హైకోర్టులో పిటిషన్లు దాఖలు చేశారు. ఈ నేపథ్యంలో సీబీఐ కోర్టు తీసుకున్న తాజా నిర్ణయంతో జగన్‌పై ఉన్న కేసుల విచారణ ఇకపై వేగంగా ముందుకు సాగే అవకాశం కనిపిస్తోంది.

## తీహార్ జైలుకు వెళ్లిన సీజేపీ నేతలకు బాసటగా రాహుల్ గాంధీ



మొదటిపేజీ తరువాయి - అరెస్టయి, శాంతి ఒప్పందం (పీస్ బాండ్)పై సంతకం చేసి విడుదలైన వీరు... ఆ ఒప్పందాన్ని ఉల్లంఘించినందున కస్టడీకి పంపినట్లు పోలీసులు తెలిపారు. వీరితో పాటు అరెస్టయిన అజింక్యా షిండే వ్యక్తిగత పూచీకత్తుపై విడుదలయ్యారు. ఈ అరెస్టులపై రాహుల్ గాంధీ ఎక్స్ (ట్విట్టర్) వేదికగా స్పందించారు. "జంతర్ మంతర్ భారత ప్రజలది. దానిని మేం తిరిగి స్వాధీనం చేసుకుంటాం. విద్యార్థులు, యువత, జర్నలిస్టులు, ఇండియా కూటమి.. అందరిదీ ఒకే లక్ష్యం. అదే పౌరుల రాజ్యాంగ హక్కుల పరిరక్షణ" అని పేర్కొన్నారు. రాహుల్‌తో పాటు అరవింద్ కేజ్రీవాల్, ఎంకే స్టాలిన్, అభిషేక్ బెనర్జీ, ఆదిత్య థాకరే వంటి పలువురు విపక్ష నేతలు కూడా ఈ అరెస్టులను ఖండించారు. తమకు మద్దతు ప్రకటించినందుకు రాహుల్ గాంధీకి సీజేపీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే ధన్యవాదాలు తెలిపారు.

## ఎట్టి పరిస్థితుల్లోనూ జాప్యం వద్దు

రాజధాని పనులపై చంద్రబాబు సమీక్ష.. కీలక ఆదేశాలు ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి నిర్మాణ పనులను వేగవంతం చేయడంపై ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యేక దృష్టి సారించారు. రాజధాని ప్రాంతంలో ప్రతి నెలా కనీసం రూ. 2 వేల కోట్ల విలువైన పనులను పూర్తి చేయాలని ఆయన అధికారులకు స్పష్టమైన లక్ష్యాన్ని నిర్దేశించారు. మంగళవారం తన క్యాంపు కార్యాలయంలో పురపాలక శాఖ మంత్రి పి. నారాయణతో పాటు వివిధ నిర్మాణ సంస్థల ప్రతినిధులతో సీఎం ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. గత నెలలో రాజధాని పరిధిలో రూ. 1,345 కోట్ల విలువైన పనులు పూర్తయినట్లు అధికారులు ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి నివేదించారు. నిర్దేశిత లక్ష్యాలను గడువులోగా చేరుకోవాలంటే పనుల వేగాన్ని మరింత పెంచాలని చంద్రబాబు సూచించారు. ప్రస్తుతం అమరావతిలో 152 ప్రాజెక్టులకు సంబంధించి సుమారు 41 వేల మంది కార్మికులు క్షేత్రస్థాయిలో పనిచేస్తున్నారని మంత్రి నారాయణ వివరించారు. వివిధ నిర్మాణ సంస్థలు చేపట్టిన పనుల పురోగతిని సీఎం స్వయంగా ఆరా తీశారు. రాజధాని అభివృద్ధిలో కీలకమైన ఔటర్ రింగ్ రోడ్డు (ఓఆర్ఆర్) ప్రాజెక్టు పనులను త్వరితగతిన పట్టాలెక్కించాలని ముఖ్యమంత్రి ఈ సందర్భంగా అధికారులను ఆదేశించారు. ఈ ప్రాజెక్టుకు సంబంధించి కేంద్ర ప్రభుత్వంతో నిరంతరం సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగాలని స్పష్టం చేశారు. నిర్మాణ పనుల్లో ఎట్టి పరిస్థితుల్లోనూ జాప్యం చోటుచేసుకోకూడదని అధికారులకు ఆయన దిశానిర్దేశం చేశారు.

# టిజెయాస్ ప్రధాన కార్యదర్శిగా కంతి మోహన్ రెడ్డి





**పోరా తెలంగాణ ప్రతినిధి// మెట్ పల్లి :** తెలంగాణ జన సమితి పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా కంతి మోహన్ రెడ్డిని నియమిస్తున్నట్టు పార్టీ వ్యవస్థపాక అధినేత ప్రొఫెసర్ కోదండరాం ప్రకటించారు. 2026-28 సంవత్సరాలకి సంబంధించి ఆయన పార్టీ నూతన కార్యవర్గాన్ని మంగళవారం హైదరాబాద్ లోని పార్టీ కార్యాలయం లో ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గత కొన్ని సంవత్సరాలుగా పార్టీ అభివృద్ధికి మోహన్ రెడ్డి చేసిన సేవల్ని గుర్తించి ఇట్టి నియామకం చేపట్టినట్టు తెలిపారు. ఇకముందు రాష్ట్ర స్థాయిలో ఆయన సేవల్ని వినియోగించుకుంటాం అని పేర్కొన్నారు.

**కార్యకర్త నుండి కార్యదర్శి వరకు...**

కంతి మోహన్ రెడ్డి 2018 సంవత్సరంలో అప్పటి టీఆరెస్ పార్టీ వీడి, టిజెయాస్ లో చేరారు. అనంతరం ఆయన సేవల్ని గుర్తించిన ప్రొఫెసర్ కోదండరాం కోరుట్ల నియోజకవర్గం ఇంచార్జీగా...

# అక్రమ ఇసుక రవాణాపై టాస్క్‌ఫోర్స్ పోలీసుల మెరుపు దాడి!

### టిప్పర్, జేసీబీ పోలీస్‌స్టేషన్‌కు తరలింపు.. చోద్యం చూస్తున్న స్థానిక అధికారులు!




**భద్రాద్రి కొత్తగూడెం,(పోరు తెలంగాణ-పినపాక నియోజకవర్గ ప్రతినిధి)భూర్గంపహాడ్ అక్టోబర్ 14:-** బూర్గంపహాడ్: అక్రమ ఇసుక రవాణాపై టాస్క్‌ఫోర్స్ పోలీసులు మెరుపు దాడి చేసినట్లు సమాచారం. ఈ దాడిలో టిప్పర్ లారీ, జేసీబీని స్వాధీనం చేసుకుని బూర్గంపహాడ్ పోలీస్‌స్టేషన్‌కు తరలించినట్లు తెలిసింది. అక్రమ ఇసుక రవాణా జరుగుతున్నప్పటికీ స్థానిక అధికారులు పట్టించుకోవడం లేదనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. టాస్క్‌ఫోర్స్ పోలీసులు రంగంలోకి దిగి దాడులు నిర్వహించడంతో స్థానిక అధికారుల పనితీరుపై చర్చ మొదలైంది. అక్రమ ఇసుక రవాణా వెనుక ఎవరున్నారు? స్థానిక అధికారులకు సమాచారం లేదా? తెలిసినా పట్టించుకోవడం లేదా? అనే ప్రశ్నలు స్థానికంగా చర్చనీయాంశంగా మారాయి. అక్రమ ఇసుక రవాణాపై ఉన్నతాధికారులు దృష్టి సారించి, ఘటనపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# దశలవారీగా అభివృద్ధి పనులు

### మొహబ్బత్ నగర్ గ్రామ సర్పంచ్ వర్త్య రాజు నాయక్..



**మహేశ్వరం, అక్టోబర్ 14, పోరు తెలంగాణ న్యూస్ ప్రతినిధి :** మొహబ్బత్ నగర్ లో దశల వారిగా అభివృద్ధి పనులను చేపట్టడం జరుగుతుందని గ్రామ సర్పంచ్ వర్త్య రాజు నాయక్ అన్నారు. బుధవారం హెచ్ఎండిఏ 40 లక్షల నిధులతో సిసి రోడ్డు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా రాజు నాయక్ మాట్లాడుతూ.. గ్రామ ప్రజలకు మెరుగైన రహదారి సౌకర్యాలు కల్పించడమే లక్ష్యంగా పనిచేయడం జరుగుతుందని అన్నారు. గ్రామంలో రోడ్లు, మంచినీరు, విద్యుత్తు తదితర సమస్యలపై దృష్టి సారించడం జరుగుతుందని అన్నారు. నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి, మాజీ ఎమ్మెల్యే కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి ప్రత్యేక చొరవతో గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పరచడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి మురళీకృష్ణ వార్డు సభ్యులు ఆంగోతు శ్రీను, అంజయ్య యాదవ్, శోభ, రాణి, ప్రవళిక, మంజుల శ్రీను, శివ యాదవ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు హేమ్లు నాయక్, యాదయ్య, అర్షద్, శ్రీకాంత్ రెడ్డి, మారమోని శ్రీరాములు యాదవ్, కీమా నాయక్, వేణు నాయక్, గణేష్ నాయక్, ప్రవీణ్ పాల్గొన్నారు.

# రైతులకు నిరంతర విద్యుత్తును సరఫరా చేయాలి



**మహేశ్వరం, అక్టోబర్ 14, పోరు తెలంగాణ న్యూస్ ప్రతినిధి :** రైతులకు నిరంతర విద్యుత్ ను సరఫరా చేయాలని రాష్ట్ర నాయకులు పాండు నాయక్, దేశ్యా నాయక్, రంగారెడ్డి జిల్లా ఓబీసీ అధ్యక్షుడు పోతర్ల సుదర్శన్ యాదవ్, బిజెపి మండల అధ్యక్షుడు టి. యాదీష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ ను అందించాలని కోరుతూ కందుకూరు డివిజన్ డి ఈ కి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. చేతికొచ్చిన పంటలు విద్యుత్ సరఫరా లేక పంటలు ఎండిపోతున్నాయని అన్నారు. వ్యవసాయ రైతులకు 24 గంటల నాణ్యమైన విద్యుత్ ను అందించాలని వారు కోరారు. విద్యుత్ కోతలను వెంటనే పరిష్కరించాలని, ఎండిపోతున్న పంటలను కాపాడాలని వారు అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు వనంపల్లి శ్రావణ్, ఉపేందర్ మీడియా కన్వీనర్ మోతే యాదయ్య, ఎర్ర పాండు, దేవేందర్, మాధవ్, ఆంగోత్ కృష్ణా నాయక్, శ్రీనివాస్, కిషన్ సాయినాథ్ పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి కలిసిన మహేశ్వరం మండల సర్పంచులు



**మహేశ్వరం, అక్టోబర్ 14, పోరు తెలంగాణ న్యూస్ ప్రతినిధి :** మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డిని మహేశ్వరం మండల సర్పంచుల పోరం అధ్యక్షుడు మునగపాటి నవీన్ ఆధ్వర్యంలో బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. సర్పంచుల సమస్యలను పరిష్కరించాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే ను కోరారు. ఈ కార్యక్రమంలో సహకార బ్యాంక్ వైస్ చైర్మన్ దేవరంపల్లి వెంకటేశ్వర్ రెడ్డి, సర్పంచుల పోరం ప్రధాన కార్యదర్శి బండారు లింగం ముదిరాజ్, సర్పంచులు శంకరయ్య, జగదీష్ కుమార్, నరసింగ్ రావు, దయ్యాల శీను, కుమార్ నాయక్, చత్రు నాయక్, దేవుల నాయక్, కృష్ణ, మోతిలాల్ నాయక్, తడకల మహేష్, రవి నాయక్, కృష్ణ యాదవ్, గాజుల రాజు, బాబు పాల్గొన్నారు.

# పాల్వంచలో వీధి కుక్కల స్వైరవిహారం!







### ఒడ్డుగూడెంలో ఏడుగురిపై విచక్షణారహిత దాడి..

### రక్తమోడిన బాధితులు!

### వీధుల్లోకి వెళ్లాలంటేనే హడలెత్తుతున్న ప్రజలు..

### మున్సిపల్ అధికారుల స్పందన ఏదీ?

**కొత్తగూడెం ఆర్సీ/పాల్వంచ, అక్టోబర్ 14(పోరు తెలంగాణ ప్రతినిధి,జివిరత్నం):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ పట్టణంలోని ఒడ్డుగూడెం ప్రాంతంలో వీధి కుక్కలు బీభత్సం సృష్టించాయి. బుధవారం ఒక్కసారిగా రెచ్చిపోయిన కుక్కలు స్థానికులపై విరుచుకుపడి ఏడుగురిని తీవ్రంగా గాయపరిచాయి. రోడ్డుపై నడుచుకుంటూ వెళ్తున్న వారిని, ఇళ్ల ముందు ఉన్న వారిని లక్ష్యంగా చేసుకుని దాడులకు దిగడంతో ప్రాంతమంతా భయాందోళనలతో అట్టుడికింది. కుక్కల దాడిలో గాయపడిన వారిని చికిత్స నిమిత్తం స్థానిక ఆసుపత్రికి తరలించారు.

**క్షణాల్లో కలకలం.. వీధుల్లో భయానక వాతావరణం!**

ప్రశాంతంగా ఉండాల్సిన ఒడ్డుగూడెం వీధులు వీధి కుక్కల దాడులతో ఒక్కసారిగా ఉలిక్కిపడ్డాయి. ఎప్పుడు ఎటువైపు నుంచి కుక్కలు దాడి చేస్తాయోనన్న భయంతో స్థానికులు బెంబేలెత్తుతున్నారు. బాధితుల్లో కొందరికి చేతులతో పాటు శరీరంలోని ఇతర భాగాలపై తీవ్ర గాయాలైనట్లు సమాచారం. ఈ ఘటనతో స్థానికుల్లో ఆందోళన మరింత పెరిగింది.

**చిన్నారులు, మహిళలు బయటకు రావాలంటేనే భయం!**

పాల్వంచ పట్టణంలో వీధి కుక్కల బెడద రోజురోజుకూ పెరుగుతోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రోడ్లపై గుంపులుగా సంచరిస్తున్న కుక్కల కారణంగా చిన్నారులు, వృద్ధులు, మహిళలు బయటకు వెళ్లాలంటేనే భయపడాల్సిన పరిస్థితి నెలకొందని వాపోతున్నారు. నిత్యం రాకపోకలు సాగించే వీధుల్లోనే ప్రజలకు భద్రత లేకపోవడం ఆందోళన కలిగిస్తోందని పేర్కొంటున్నారు.

**ఏడుగురిపై దాడి జరిగినా.. ఇకనైనా మేల్కొంటారా?**

ఒకే ప్రాంతంలో ఏడుగురిపై కుక్కలు దాడి చేసిన ఘటన పట్టణంలో వీధి కుక్కల సమస్య తీవ్రతకు అద్దం పడుతోంది. ప్రజల ప్రాణాలకు ముప్పు వాటిల్లిన తర్వాతే అధికారులు స్పందిస్తారా? ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత అధికారులపై లేదా? అంటూ స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు తక్షణమే స్పందించి, దాడులకు పాల్పడుతున్న కుక్కలను గుర్తించి, నిబంధనలకు అనుగుణంగా ప్రజల భద్రతకు అవసరమైన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నారు. బాధితులకు మెరుగైన వైద్యం అందించడంతో పాటు, వీధి కుక్కల బెడద నుంచి పట్టణ ప్రజలకు శాశ్వత ఉపశమనం కల్పించాలని కోరుతున్నారు. ప్రజల ప్రాణాలకు భరోసా కల్పించాల్సిన బాధ్యత అధికారులదే. మరో ప్రమాదం జరిగే వరకు వేచి చూడకుండా ఇప్పటికైనా చర్యలు చేపట్టాలని ఒడ్డుగూడెం వాసులు డిమాండ్ చేస్తున్నారు.

# లయన్స్ క్లబ్ ఆఫ్ చెన్నూర్ మరియు స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న మెగా రక్తదాన శిబిరం వాల్ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న పట్టణ సీఐ



**పోరుతెలంగాణ ప్రతినిధి చెన్నూరు::** మెగా రక్తదాన శిబిరం వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించిన చెన్నూరు సీఐ బాన్సీలాల్. యువత, పట్టణ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రాణదాతలు కావాలి: సీఐ బాన్సీలాల్ పిలుపు లయన్స్ క్లబ్ ఆఫ్ చెన్నూర్, స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహణ రక్తదానం అనేది ప్రాణాలను కాపాడే అత్యంత పవిత్రమైన మహాదానమని, ప్రతి ఒక్కరూ రక్తదాన మహాయజ్ఞంలో భాగస్వాములు కావాలని చెన్నూరు పట్టణ సీఐ బాన్సీలాల్ పిలుపునిచ్చారు. లయన్స్ క్లబ్ ఆఫ్ చెన్నూర్ మరియు స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న మెగా రక్తదాన శిబిరానికి సంబంధించిన వాల్ పోస్టర్‌ను చెన్నూరు పట్టణ సీఐ బాన్సీలాల్ చేతుల మీదుగా బుధవారం ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీఐ బాన్సీలాల్ మాట్లాడుతూ... అత్యవసర పరిస్థితుల్లో ఉన్న బాధితులకు మనం చేసే ఒక్క రక్తదానం పునర్జన్మను ప్రసాదిస్తుందని పేర్కొన్నారు. రాబోయే మెగా రక్తదాన శిబిరంలో చెన్నూరు పట్టణంతో పాటు పరిసర ప్రాంతాల యువకులు, ప్రజలు పెద్ద ఎత్తున స్వచ్ఛందంగా పాల్గొని రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాలని ఆయన ఆకాంక్షించారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు లయన్ నిమ్మల సాగర్, జోన్ చైర్‌పర్సన్ లయన్ జాడి తిరుపతి, బ్లడ్ బ్యాంక్ చైర్‌పర్సన్ లయన్ బొల్లంపల్లి నాగరాజు గౌడ్, బ్లడ్ బ్యాంక్ కో-చైర్‌పర్సన్ లయన్ పప్పురెడ్డి దీక్షిత్, కోశాధికారి లయన్ సొడం శ్రీనివాస్, లయన్స్ క్లబ్ ప్రతినిధులు లయన్ జక్కుల సత్యనారాయణ, నగునూరి మహేష్ గౌడ్, నస్పూరి కార్తీక్, రిత్విక్ తదితరులు పాల్గొన్నారు.

# 22 కోట్ల ఆసుపత్రికి స్థల గండం!

### ఏడాదిన్నరగా ముందుకు సాగని నిర్మాణం..

### దేవునికుంట స్థలంపై అధికారుల నిర్ణయం కోసం ఎదురుచూపులు

### రూ.22 కోట్ల నిధులు వెనక్కి వెళ్లే ప్రమాదం!

### నాలుగు ఎకరాలు అవసరం.. దేవునికుంటలో 1.20 ఎకరాల స్థలం..



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి దోమకొండ, అక్టోబర్ 14 (పోరు తెలంగాణ న్యూస్:) :** కామారెడ్డి జిల్లా దోమకొండ మండల కేంద్రంతో పాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో మంజూరైన 50 పడకల ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణం స్థల సమస్యతో ముందుకు సాగడం లేదు. రాష్ట్ర ప్రభుత్వం సుమారు రూ.22 కోట్ల నిధులు మంజూరు చేసి ఏడాదిన్నర గడుస్తున్నా నిర్మాణ పనులు ప్రారంభం కాకపోవడంతో ప్రజల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. ఆసుపత్రి నిర్మాణానికి అవసరమైన స్థలాన్ని ఎంపిక చేసి అధికారులకు నివేదిక అందించడంలో జాప్యం జరుగుతుండటంతో ప్రాజెక్టు భవిష్యత్తుపై సందిగ్ధత నెలకొంది. నిర్ణీత గడువులోగా పనులు ప్రారంభం కాకపోతే మంజూరైన నిధులపై ప్రభావం పడే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన చెందుతున్నారు.

**నాలుగు ఎకరాలు కావాలి.. అందుబాటులో ఉన్నది 1.20 ఎకరాలే!**

50 పడకల ఆసుపత్రి నిర్మాణానికి సుమారు నాలుగు ఎకరాల స్థలం అవసరమని సంబంధిత అధికారులు పేర్కొంటున్నట్లు సమాచారం. అయితే దోమకొండ గ్రామపంచాయతీ పాలకవర్గం స్థానిక దేవునికుంట ప్రాంతంలో సుమారు 1.20 ఎకరాల స్థలాన్ని ప్రతిపాదిస్తూ తీర్మానం చేసి తహసీల్దార్‌కు నివేదిక పంపినట్లు తెలిసింది. అవసరమైన స్థలంతో పోలిస్తే ప్రతిపాదించిన భూమి విస్తీర్ణం తక్కువగా ఉండటంతో నిర్మాణానికి అనుకూలతపై సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ఆసుపత్రి భవన నిర్మాణంతో పాటు రోగులకు అవసరమైన వైద్య సదుపాయాలు, వాహనాల పార్కింగ్, ఇతర మౌలిక వసతులు కల్పించాలంటే సరిపడా స్థలం అవసరం. ఈ నేపథ్యంలో దేవునికుంటలో ప్రతిపాదించిన స్థలం ఆసుపత్రి నిర్మాణానికి సరిపోతుందా? సాంకేతికంగా అనుకూలంగా ఉందా? అనే అంశాలపై అధికారులు స్పష్టత ఇవ్వాల్సి ఉంది.

**కుంట స్థలంలో నిర్మాణం సాధ్యమేనా?**

గతంలో దేవునికుంట ప్రాంతంలో నీరు నిల్వ ఉండటం, అక్కడి నేల మెత్తగా ఉండటంతో ఆసుపత్రి నిర్మాణానికి ఆ స్థలం అనుకూలంగా ఉండకపోవచ్చని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. అక్కడ భవనం నిర్మిస్తే పునాదుల పటిష్టత, భవిష్యత్తులో భవన భద్రతపై ఎలాంటి ప్రభావం ఉంటుందనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. మరోవైపు, ఆసుపత్రి నిర్మాణానికి అవసరమైన స్థలం అందుబాటులో లేకపోవడంతో ప్రత్యామ్నాయ భూమిని గుర్తించాల్సిన అవసరం ఉందని స్థానికులు సూచిస్తున్నారు. దేవునికుంట స్థలంలోనే నిర్మాణం చేపట్టాలంటే ముందుగా భూమి స్వభావం, విస్తీర్ణం, యాజమాన్య వివరాలు, నిర్మాణానికి సంబంధించిన సాంకేతిక అంశాలను సంబంధిత శాఖల అధికారులు క్షుణ్ణంగా పరిశీలించాలి. నిపుణుల నివేదిక ఆధారంగా తుది నిర్ణయం తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

**స్థలం కోసం కాంట్రాక్టర్ ఎదురుచూపులు!**

ఆసుపత్రి నిర్మాణానికి సంబంధించిన ప్రక్రియ ముందుకు సాగుతున్నప్పటికీ, స్థల ఎంపికలో జాప్యం కారణంగా పనులు ప్రారంభం కావడం లేదని తెలుస్తోంది. నిర్మాణానికి అవసరమైన స్థలాన్ని ఖరారు చేసి అప్పగిస్తే పనులు ప్రారంభించే అవకాశం ఉంటుంది. కానీ ఏడాదిన్నరగా స్థల సమస్య పరిష్కారం కాకపోవడంతో ప్రాజెక్టు అమలులో జాప్యం కొనసాగుతోంది.రూ.22 కోట్లతో నిర్మించాల్సిన ఆసుపత్రికి నిధులు మంజూరైనప్పటికీ, స్థల సమస్య కారణంగా నిర్మాణం ప్రారంభం కాకపోవడం ప్రజలకు నిరాశ కలిగిస్తోంది. నిర్ణీత గడువులోగా నిర్మాణ పనులు ప్రారంభం కాకపోతే నిధుల వినియోగంపై ప్రభావం పడుతుందా? నిధులు వెనక్కి వెళ్లే పరిస్థితి ఉందా? అనే విషయాలపై ప్రభుత్వం, సంబంధిత అధికారులు స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉంది.

**చిన్న రోగాలకూ కామారెడ్డికే వెళ్లాల్సిన పరిస్థితి!**

ప్రస్తుతం దోమకొండలోని 30 పడకల ఆసుపత్రి ద్వారా ప్రజలకు వైద్య సేవలు అందుతున్నాయి. అయితే కొన్ని సందర్భాల్లో మెరుగైన వైద్యం అవసరమైన రోగులను కామారెడ్డి ఆసుపత్రికి పంపిస్తున్నారని స్థానికులు చెబుతున్నారు. అత్యవసర వైద్యం అవసరమైనప్పుడు దూరప్రాంతాలకు వెళ్లాల్సి రావడంతో పేద కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.దోమకొండలో 50 పడకల ఆసుపత్రి అందుబాటులోకి వస్తే మండల కేంద్రంతో పాటు పరిసర గ్రామాల ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందే అవకాశం ఉంటుంది. ప్రయాణ ఖర్చులు తగ్గడంతో పాటు అత్యవసర పరిస్థితుల్లో సకాలంలో చికిత్స పొందేందుకు వీలవుతుంది. ముఖ్యంగా పేదలు, గర్భిణులు, వృద్ధులు, చిన్నపిల్లలకు ఈ ఆసుపత్రి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ప్రజలు పేర్కొంటున్నారు.

**ప్రత్యామ్నాయ స్థలాన్ని గుర్తించాలి**

దేవునికుంటలో ప్రతిపాదించిన స్థలం ఆసుపత్రి నిర్మాణానికి సరిపోకపోతే అధికారులు ప్రత్యామ్నాయ ప్రభుత్వ భూమిని గుర్తించాలని స్థానికులు కోరుతున్నారు. ఒకే చోట అవసరమైన విస్తీర్ణంలో భూమిని ఎంపిక చేసి, అన్ని శాఖల అనుమతులు పొందిన అనంతరం నిర్మాణ పనులు ప్రారంభించేలా చర్యలు చేపట్టాలని సూచిస్తున్నారు. జిల్లా కలెక్టర్, వైద్య ఆరోగ్యశాఖ అధికారులు, రెవెన్యూ శాఖ అధికారులు సమన్వయంతో వ్యవహరించి స్థల సమస్యను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు. అవసరమైన స్థలాన్ని ఎంపిక చేసి ప్రభుత్వానికి నివేదిక అందిస్తే నిర్మాణ పనులు ప్రారంభమయ్యే అవకాశం ఉందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ప్రజారోగ్యానికి ఎంతో కీలకమైన 50 పడకల ఆసుపత్రి నిర్మాణం మరోసారి జాప్యానికి గురికాకుండా ప్రజాప్రతినిధులు, అధికారులు చొరవ తీసుకోవాల్సిన అవసరం ఉంది. మంజూరైన నిధులు వృథా కాకుండా, ఆసుపత్రి దోమకొండలోనే నిర్మితమయ్యేలా చర్యలు చేపట్టి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని స్థానికులు కోరుతున్నారు.

**రెవిన్యూ వాళ్లను నివేదిక అడిగాను**

**ఇరిగేషన్ తరపున ఎలాంటి నోటిఫికేషన్ ఇవ్వలేదు**

**ఇరిగేషన్ డి ఈ వివరణ.**

దోమకొండ 50 పడగల ఆసుపత్రి విషయంలో స్థలం నిర్ణయం కోసం ఎమ్మార్వో నివేదిక అడిగాము ఎమ్మార్వో నివేదిక ఇచ్చాక ఇరిగేషన్ ఇరిగేషన్ చేసి కలెక్టర్కు నివేదికలు పంపుతాం ఆస్పత్రి నిర్మాణానికి ఎలాంటి డినోటిఫికేషన్ దేవునికుంట స్థలంలో ఇవ్వలేదు ఇట్ ఇస్ అండర్ ప్రాసెస్ ఇరిగేషన్ తరపున ఎలాంటి డి నోటిఫికేషన్ ఆసుపత్రి నిర్మాణం కోసం నోటిఫికేషన్ ఇవ్వలేదు ఉన్నతాధికారుల నిర్ణయం మేరకు అనుమతి ఉంటుందా లేదా తెలియదు పూర్తిస్థాయి నివేదికలు ఇంకా రాలేదు సిద్ధమవుతున్నాయి నివేదికలు జిల్లా కలెక్టర్ కి శాఖ తరపున పంపిస్తాం.

# ఇందిరమ్మ ఇంటి పట్టాల పంపిణీ చేసిన పినపాక ఎమ్మెల్యే, పాయం



**మణుగూరు అక్టోబర్ 14పోరు తెలంగాణ జిల్లా ప్రతినిధి కూరపాటి దాసు :** మణుగూరు పట్టణ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మణుగూరు మున్సిపాలిటీ పరిధిలోని లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమంలో పినపాక ఎమ్మెల్యే, తెలంగాణ శాసనసభ ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్మన్ పాయం వెంకటేశ్వర్లు పాల్గొని లబ్ధిదారులకు పట్టాలను అందజేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో, రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సహకారంతో ప్రజా ప్రభుత్వం పేదల సంక్షేమానికి పెద్దపీట వేస్తూ ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తోందని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. ప్రతి పేద కుటుంబానికి సొంత ఇల్లు ఉండాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిందని, అర్హులైన లబ్ధిదారులకు ఇళ్ల మంజూరు, పట్టాల పంపిణీ ద్వారా వారి సొంతింటి కలను నిజం చేసేందుకు కృషి చేస్తోందని తెలిపారు. ప్రజా ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ పేదల జీవితాల్లో వెలుగులు నింపేందుకు ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. పేదల సంక్షేమం, నిరుపేద కుటుంబాలకు గృహ భద్రత కల్పించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యాలని, అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా కృషి చేస్తామని ఎమ్మెల్యే తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా పేద కుటుంబాలకు సొంతింటి భరోసా కలగడంతో పాటు వారి జీవితాల్లో కొత్త ఆశలు చిగురిస్తాయని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, పినపాక నియోజకవర్గ అభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తానని పాయం వెంకటేశ్వర్లు తెలిపారు. పేదల సంక్షేమమే లక్ష్యంగా, ప్రతి నిరుపేద కుటుంబానికి సొంతింటి భరోసా కల్పించే దిశగా ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతోందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్, ఎంపీవో, హౌసింగ్ ఏఈ, మండల అధ్యక్షులు, టౌన్ అధ్యక్షులు, మైనారిటీ అధ్యక్షులు, మహిళా అధ్యక్షురాలు, జిల్లా ముఖ్య నాయకులు, సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, ముఖ్య నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ఉప్పుగడ్డ తండా అభివృద్ధికి కృషి



### సమస్యలు లేని తండాగా తీర్చిదిద్దడమే లక్ష్యం..

### ఉప్పుగడ్డ తండా సర్పంచ్, మహేశ్వరం మండల సర్పంచుల పోరం అధ్యక్షుడు, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి నెనావత్ రాజు నాయక్..

**మహేశ్వరం, అక్టోబర్ 14, పోరు తెలంగాణ న్యూస్ ప్రతినిధి :** ఉప్పుగడ్డ తండా అభివృద్ధికి నిరంతరం కృషి చేయడం జరుగుతుందని ఉప్పుగడ్డ తండా గ్రామ సర్పంచ్, మహేశ్వరం మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు, రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి నెనావత్ రాజు నాయక్ తెలిపారు. బుధవారం ఉప్పుగడ్డ గ్రామపంచాయతీలో సీసీ రోడ్డు పనులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా రాజు నాయక్ మాట్లాడుతూ.. తండాలో రోడ్లు, విద్యుత్తు, మంచినీరు తదితర సమస్యలపై దృష్టి సారించడం జరుగుతుందని ఆయన తెలిపారు. నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి, మాజీ ఎమ్మెల్యే కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి ప్రత్యేక చొరవతో తండాలలో అభివృద్ధి పనులను చేపట్టడం జరుగుతుందని ఆయన అన్నారు. పెండింగ్ పనులను దశలవారీగా చేపట్టి పూర్తి చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి ఈశ్వర్ నాయక్, ఉపసర్పంచ్ మోహన్ నాయక్, వార్డు సభ్యులు సరిత శ్రీనివాస్, రవీందర్ నాయక్, పరమేష్ నాయక్, శివ నాయక్, మాజీ వార్డు సభ్యులు మోహన్ నాయక్, దేశ్యా నాయక్, సురేష్, మున్నా గ్రామస్తులు లక్ష్మణ్, రవీందర్, శివ మాత్రు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# మహిళా ప్రజాప్రతినిధులపై వేధింపులు: సర్పంచ్, ఉప సర్పంచ్, మరియు ప్రభుత్వ ఉపాధ్యాయుడు సహా పలువురిపై ఒకేసారి రెండు కేసులు నమోదు



### కోర్టు ఆదేశాలతో మాచారెడ్డి పీఎస్‌లో కేసు నమోదు

### ఫరీద్‌పేట్‌లో వరుస కేసులతో కలకలం రేపుతున్న సర్పంచ్ అరాచకాలు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 14(పోరు తెలంగాణ న్యూస్:) :** కామారెడ్డి జిల్లా పాల్వంచ మండలం ఫరీద్‌పేట్ గ్రామంలో ప్రజాస్వామ్య విలువలను, చట్టాన్ని అపహాస్యం చేస్తూ మహిళా ప్రజాప్రతినిధులపై కక్షసాధింపు చర్యలకు పాల్పడుతున్న ఘటనలో గ్రామ సర్పంచ్‌తో పాటు ఆయన అనుచరులపై కోర్టు ఆదేశాల మేరకు పోలీసులు వరుసగా రెండు క్రిమినల్ కేసులు నమోదు చేశారు. గ్రామంలో అక్రమాలను ప్రశ్నిస్తున్న 1వ వార్డు మహిళా సభ్యురాలు తగిరించ రామదేవిని లక్ష్యంగా చేసుకుని దౌర్జన్యాలకు పాల్పడిన ఘటనలపై మాచారెడ్డి పోలీస్ స్టేషన్‌లో రెండు కేసులు నమోదయ్యాయి.

**1వ కేసు వివరాలు – అర్ధరాత్రి వేధింపులు):**

ఫరీద్‌పేట్ గ్రామానికి చెందిన 9వ వార్డు ఎస్సీ మహిళా వార్డు సభ్యురాలపై సర్పంచ్ వర్గం కక్షసాధింపు చర్యలకు పాల్పడుతుండగా.. దానికి అండగా నిలిచిన 1వ వార్డు మహిళా సభ్యురాలు తగిరించ రామదేవి ఆ వీడియోను వాట్సాప్ గ్రూప్‌లో షేర్ చేశారు. ఈ విషయమై కక్షగట్టిన నిందితులు, ఒక మహిళా ప్రజాప్రతినిధి అని కూడా చూడకుండా అర్ధరాత్రి సమయంలో ఫోన్ చేసి తీవ్రమైన బూతులు తిడుతూ, అసభ్యంగా దూషిస్తూ భయభ్రాంతులకు గురిచేశారు. కోర్టు ఆదేశాల మేరకు పోలీసులు 1. కొంగల భూమేష్, 2. కొంగల వెంకట్, 3. జీడిపల్లి నర్సింహ రెడ్డి (సర్పంచ్), 4. కోలా బాలగౌడ్ (ఉపసర్పంచ్)లపై కేసు నమోదు చేశారు. ప్రభుత్వ ఉద్యోగంలో ఉంటూ సర్పంచ్ కి గులంగిరి చేస్తున్న ఉపాధ్యాయుడు కొంగల వెంకట్: ప్రభుత్వం నుండి ప్రతినెల జీతం తీసుకుంటూ విద్యార్థులకు ఆదర్శంగా ఉండాల్సిన ఉపాధ్యాయుడు కొంగల వెంకట్, నిబంధనలను తుంగలో తొక్కి సర్పంచ్ అక్రమ రాజకీయాలకు పూర్తిగా మద్దతు చేస్తున్నాడు. ఒక మహిళా ప్రజాప్రతినిధి అని చూడకుండా అర్ధరాత్రి వేళల్లో బెదిరింపులకు పాల్పడటం, అనుచరులతో బూతులు తిట్టించడం వంటి చర్యలకు పాల్పడుతున్న ఈ సర్కార్ మాస్టర్ తీరుపై విద్యాశాఖ నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ వ్యక్తమవుతోంది.

**2వ కేసు వివరాలు – బెల్ట్ షాపుల వ్యతిరేకతపై దౌర్జన్యం:**

గ్రామంలో యువత పెడదోవ పడుతుందనే ఉద్దేశంతో బెల్ట్ షాపు ఏర్పాటును వ్యతిరేకిస్తూ సెప్టెంబర్ 29న 1వ వార్డు మహిళా సభ్యురాలు తగిరించ రామదేవి, 7వ వార్డు సభ్యురాలు జ్యోతి, 3వ వార్డు సభ్యుడు వెంకటస్వామి గౌడ్ తదితరులు గ్రామ పంచాయతీ కార్యాలయానికి వెళ్లి సర్పంచ్ వ్యవహారశైలిపై నిరసన తెలిపారు. అదే సమయంలో అక్కడకు వచ్చిన బట్ట శంకర్ అనే వ్యక్తి.. మహిళా వార్డు సభ్యులను లక్ష్యంగా చేసుకుని అత్యంత అసభ్య పదజాలంతో దూషిస్తూ, “సర్పంచ్ నర్సింహారెడ్డి చెప్పినట్టే వినాలి, లేకపోతే చంపుతాం” అంటూ ప్రాణహాని బెదిరింపులకు పాల్పడ్డాడు. ఈ ఘటనపై కూడా కోర్టు ఆదేశాలతో పోలీసులు 1. బట్ట శంకర్, 2. జీడిపల్లి నర్సింహ రెడ్డి (సర్పంచ్)లపై దీచీూ చట్టం సెక్షన్ 352, తీ/ష 3(5) కింద మరో కేసు నమోదు చేశారు. కోర్టు ఆదేశాలతో వరుస కేసులు నమోదవుతుండటంతో.. ధైర్యంగా అక్రమాలను ఎండగడుతున్న 1వ వార్డు మహిళా సభ్యురాలు తగిరించ రామదేవి పోరాటాన్ని గ్రామ ప్రజలు, ప్రజా సంఘాలు అభినందిస్తున్నాయి.

# క్లీన్ మణుగూరు గా మార్చే వరకు ఉద్యమ ఆగదు పినపాక మాజీ శాసనసభ్యులు రేగా కాంతారావు

### ప్రజా సమస్యలపై బీఆర్ఎస్ పోరుబాట..

### రోడ్ల దుస్థితిపై నిలదీ

### ఇసుక లారీల రాకపోకలతో కాలుష్య కష్టాలు.. గుంతలు పూడ్చి నిత్యం వాటరింగ్ చేయాలని డిమాండ్





**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,(పోరు తెలంగాణ-పినపాక నియోజకవర్గ ప్రతినిధి) మణుగూరు అక్టోబర్ 14 :-** మణుగూరు పట్టణంలో ప్రజా సమస్యలు రోజురోజుకూ తీవ్రమవుతున్నా వాటి పరిష్కారంపై సంబంధిత అధికారులు, సంస్థలు ఎంతవరకు దృష్టి సారిస్తున్నాయన్న ప్రశ్నలు వెల్లువెత్తుతున్నాయి. ప్రధాన రహదారుల దుస్థితి, ఇసుక లారీల రాకపోకలతో వ్యాపిస్తున్న దుమ్ము, ధూళి ప్రజలకు నిత్య సమస్యగా మారుతున్నాయన్న ఆవేదన వ్యక్తమవుతోంది. ప్రజల ఆరోగ్యానికి, రహదారుల భద్రతకు సంబంధించిన సమస్యలు పరిష్కారం కావాలంటూ బీఆర్ఎస్ శ్రేణులు ఆందోళన బాట పట్టాయి. పినపాక మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు, పార్టీ నియోజకవర్గ నాయకుల ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నా మణుగూరులో నెలకొన్న సమస్యలను మరోసారి తెరపైకి తెచ్చింది.

**రోడ్లపై గుంతలు.. గాలిలో దుమ్ము**

మణుగూరు ప్రధాన రహదారులపై గుంతలు, ఇసుక లారీల రాకపోకల కారణంగా ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆందోళనకారులు పేర్కొన్నారు. ముఖ్యంగా సీఎస్పీ కాటా వద్ద రహదారి పరిస్థితిని చక్కదిద్దాలని, గుంతలను తక్షణమే పూడ్చాలని డిమాండ్ చేశారు. ఇసుక లారీలు తిరిగే మార్గాల్లో ప్రతిరోజూ వాటరింగ్ నిర్వహించి దుమ్ము, ధూళి వ్యాప్తిని నియంత్రించాలని కోరారు. పట్టణ ప్రజలు ప్రశాంతంగా జీవించేందుకు కనీస వసతులు కల్పించాల్సిన బాధ్యత సంబంధిత యంత్రాంగంపై ఉందని స్పష్టం చేశారు.

**సింగరేణి బాధ్యత ఏది?**

మణుగూరులో సింగరేణి కార్యకలాపాలు, రవాణా మార్గాలకు సంబంధించిన సమస్యల నేపథ్యంలో రహదారుల నిర్వహణ, కాలుష్య నియంత్రణపై సంస్థ బాధ్యతను బీఆర్ఎస్ నాయకులు ప్రశ్నించారు. ఇసుక లారీల రాకపోకలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నప్పుడు సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాల్సిన అవసరం లేదా అని నిలదీశారు. రహదారుల మరమ్మతులు, నిరంతర వాటరింగ్ వంటి చర్యలను మాటలకే పరిమితం చేయకుండా క్షేత్రస్థాయిలో అమలు చేయాలని డిమాండ్ చేశారు.పారిశ్రామిక ప్రాంతాల్లో అభివృద్ధి ఎంత ముఖ్యమో, ఆ అభివృద్ధి వల్ల స్థానిక ప్రజలకు కలిగే ఇబ్బందులను తగ్గించడం కూడా అంతే ముఖ్యమనే అభిప్రాయం ఈ నిరసనలో వ్యక్తమైంది. ప్రజల అవసరాలను పక్కనపెట్టి అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగితే అసంతృప్తి పెరిగే అవకాశం ఉందని రాజకీయ వర్గాలు పేర్కొంటున్నాయి.

**ప్రజా సమస్యలపై రాజకీయ పోరాటం**

ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లేందుకు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళలు, పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొని సమస్యల పరిష్కారానికి నినాదాలు చేశారు.

**హామీలు కాదు.. పరిష్కారాలు కావాలి**

మణుగూరు ప్రజలకు ఇప్పుడు కావాల్సింది రాజకీయ విమర్శలు, ప్రతివిమర్శలు మాత్రమే కాదు. గుంతలు లేని రహదారులు, దుమ్ము ధూళి లేని ప్రయాణం, కాలుష్య నియంత్రణకు నిరంతర చర్యలు. సింగరేణి యాజమాన్యం, సంబంధిత అధికారులు సమన్వయంతో వ్యవహరించి సమస్యల పరిష్కారానికి కార్యాచరణ రూపొందించాల్సిన అవసరం ఉంది. రహదారుల మరమ్మతులు, వాటరింగ్ నిర్వహణకు బాధ్యతలను స్పష్టంగా నిర్దేశించి, అమలుపై పర్యవేక్షణ చేపట్టాలి. ప్రజల ఆరోగ్యం, భద్రతకు సంబంధించిన అంశాలను నిర్లక్ష్యం చేయడానికి వీల్లేదు. బీఆర్ఎస్ చేపట్టిన ఈ నిరసనతోనైనా సంబంధిత యంత్రాంగం స్పందించి మణుగూరు ప్రజలకు ఉపశమనం కలిగించే చర్యలు చేపడుతుందా అన్నది వేచి చూడాలి. ప్రజా సమస్యల పరిష్కారమే ఏ రాజకీయ పోరాటానికైనా అసలైన ఫలితం. ఆ ఫలితం క్షేత్రస్థాయిలో కనిపించినప్పుడే ప్రజల్లో విశ్వాసం పెరుగుతుంది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, మహిళలు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అలుపెరగని పోరాట యోధుడు ఆదివాసీ బిడ్డ రేగా కాంతారావు!

### ప్రజాసేవే లక్ష్యంగా.. ప్రజలే బలంగా ముందుకు సాగుతున్న నాయకుడు!



**భద్రాద్రి కొత్తగూడెం,పోరు తెలంగాణ-పినపాక నియోజకవర్గం ప్రతినిధి-వల్లెపోగు రాము)మణుగూరు అక్టోబర్ 14:-** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రాజకీయాల్లో తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపును సంపాదించుకుంటూ, ప్రజలతో మమేకమవుతూ ముందుకు సాగుతున్న నాయకుడు రేగా కాంతారావు. అలుపెరగని పోరాట పటిమ, ఆదివాసీ బిడ్డగా తన మూలాలపై గౌరవం, ప్రజా సమస్యలపై స్పందించే తత్వం ఆయనను ప్రత్యేకంగా నిలబెడుతున్నాయని ఆయన అభిమానులు, అనుచరులు పేర్కొంటున్నారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ, వివిధ కార్యక్రమాలు చేపడుతూ, ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తూ తనదైన శైలిలో ముందుకు సాగుతున్నారు. సామాజిక కార్యక్రమాలు, ప్రజా సంక్షేమ కార్యక్రమాల ద్వారా ప్రజలతో అనుబంధాన్ని పెంపొందించుకుంటూ రాజకీయాల్లో తనదైన ముద్ర వేయడానికి ప్రయత్నిస్తున్నారు. ఆదివాసీ సమాజం నుంచి ఎదిగిన నాయకుడిగా తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపును ఏర్పరుచుకుంటూ, తన పోరాట పటిమతో కార్యకర్తల్లో ఉత్సాహాన్ని నింపుతూ ముందుకు సాగుతున్నారని ఆయన అనుచరులు అభిప్రాయపడుతున్నారు. ప్రజలతో మమేకమవుతూ, నిరంతరం కార్యక్రమాల్లో పాల్గొంటూ, తనదైన నాయకత్వ శైలితో జనాదరణ పొందుతున్నారని వారు చెబుతున్నారు.

**ప్రజలతో అనుబంధం.. సేవలో నిరంతర ప్రయాణం!**

నాయకుడిగా ఎదగడమే కాకుండా ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోవడం ముఖ్యమనే భావనతో ముందుకు సాగుతున్న రేగా కాంతారావు ప్రయాణం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా నిలుస్తోంది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రజలతో మరింత అనుబంధాన్ని పెంపొందించుకుంటూ, తన రాజకీయ ప్రస్థానాన్ని కొనసాగిస్తున్నారు.




# పల్లెకో ప్రతినిధి కార్యక్రమానికి శ్రీకారం

### తొలి కమిటీ ఏర్పాటు చేసిన కోడిప్యాక సాయిరాంకు ప్రశంసా పత్రం



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 14 (పోరు తెలంగాణ న్యూస్:) :** సమాచార హక్కు చట్టం సాధన కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన ‘పల్లెకో ప్రతినిధి’ కార్యక్రమంలో భాగంగా తొలి కమిటీని ఏర్పాటు చేసిన సంస్థ రాష్ట్ర ఉపాధ్యక్షులు, కామారెడ్డి జిల్లా అధ్యక్షులు కోడిప్యాక సాయిరాంను సంస్థ జాతీయ చైర్మన్ డా. చంటి ముదిరాజ్ అభినందించారు. సంస్థ లక్ష్యాలను క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్లేందుకు ఆయన చేసిన కృషిని ప్రశంసిస్తూ సంస్థ తరఫున ప్రశంసా పత్రం అందజేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా గ్రామస్థాయిలో కమిటీల ఏర్పాటుకు ఈ తొలి అడుగు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. సమాచార హక్కు చట్టంపై ప్రజల్లో అవగాహన పెంపొందించడంతో పాటు, చట్టం ద్వారా ప్రజలకు అందాల్సిన హక్కులు, సేవలపై అవగాహన కల్పించేందుకు ‘పల్లెకో ప్రతినిధి’ కార్యక్రమం దోహదపడుతుందని తెలిపారు. కోడిప్యాక సాయిరాం స్ఫూర్తితో రాష్ట్రవ్యాప్తంగా కమిటీల ఏర్పాటును విస్తరించి, సంస్థ లక్ష్యాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని డా. చంటి ముదిరాజ్ పిలుపునిచ్చారు.

# అశ్వాపురంలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం

### 250 మందికి కంటి పరీక్షలు.. 25 మందికి శస్త్రచికిత్సలు



**భద్రాద్రి కొత్తగూడెం,పోరు తెలంగాణ-పినపాక నియోజకవర్గ ప్రతినిధి)అశ్వాపురం అక్టోబర్ 14:-**మండల కేంద్రంలోని కాల్వ బజారులో గల షిరిడి సాయిబాబా ఆలయం వద్ద బుధవారం లయన్స్ క్లబ్ ఆఫ్ అశ్వాపురం స్టార్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. వైరా లయన్స్ కంటి ఆసుపత్రి వైద్యులు శిబిరంలో సుమారు 250 మందికి కంటి పరీక్షలు నిర్వహించారు. పరీక్షల అనంతరం సుమారు 25 మందికి కంటి శస్త్రచికిత్సలు అవసరమని, మరో 50 మందికి కళ్లద్దాలు అవసరమని వైద్యులు గుర్తించారు. మిగిలిన వారికి ఉన్న స్వల్ప కంటి సమస్యలకు కంటి చుక్కల మందులను అందజేశారు. శస్త్రచికిత్సలు అవసరమైన 25 మందికి శుక్రవారం వైరా కంటి ఆసుపత్రిలో ఆపరేషన్లు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా లయన్స్ జోన్ చైర్మన్ సత్యప్రకాష్ నల్లగట్ల మాట్లాడుతూ, ఉచిత కంటి వైద్య శిబిరానికి ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా ఇటువంటి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్ మనోహర వర్మ, మణుగూరు లయన్స్ క్లబ్ చాప్టర్ ప్రెసిడెంట్ బూర్గుల సురేష్, మణుగూరు లయన్స్ క్లబ్ సెక్రటరీ ఎం. శ్రీనివాస్, లయన్ బాబురావు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన పట్టభద్రులకు ఓటరు జాబితాలో చోటు కల్పించాలి

### ఆర్డీవో జగదీశ్వర్ రెడ్డి..



**మహేశ్వరం, అక్టోబర్ 14, పోరు తెలంగాణ న్యూస్ ప్రతినిధి :** అర్హులైన పట్టభద్రులందరికి ఓటరు జాబితాలో చోటు కల్పించాలని ఆర్డీవో జగదీశ్వర్ రెడ్డి అన్నారు. బుధవారం ఎమ్మెల్సీ పట్టబద్రుల ఓటరు దరఖాస్తుల పరిశీలనపై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో జగదీశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. ఓటరు నమోదు ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా ఎన్నికల నిబంధనలకు అనుగుణంగా ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించాలని ఆయన సూచించారు. ఓటరు నమోదు దరఖాస్తుల ధ్రువీకరణలో పాటించాల్సిన విధివిధానాలపై ఆయన అవగాహన కల్పించారు. కందుకూరు రెవెన్యూ డివిజన్ పరిధిలోని గ్రామపంచాయతీ అధికారులు, జిపిఓలు టాక్స్ ఇన్స్పెక్టర్లు, బిల్ కలెక్టర్లకు ఎమ్మెల్సీ పట్టబద్రుల ఓటరు నమోదు పై శిక్షణ కార్యక్రమంలో తగు సూచనలు, సలహాలను ఆయన వివరించారు. అర్హులైన వారికి ఓటరు జాబితాలో చోటు కల్పించాలని ఆయన కోరారు. ఇప్పటికే దరఖాస్తు చేసుకున్న వారు ఓటరు జాబితాలో తమ పేరు నమోదైనదో లేదో నిర్ధారించుకోవాలని అన్నారు. ప్రతి ఒక్కరు ఓటరు నమోదు పై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ఎన్నికల ప్రక్రియలో భాగస్వాములు కావాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ గోపాల్, ఎన్నికల డి టి నరేష్, సిబ్బంది పాల్గొన్నారు.

# చింతిరాల కాలనీ గ్రామపంచాయతీలో పర్యటించిన RWS డిఈ,ఏఈ



**భద్రాద్రి కొత్తగూడెం,(పోరు తెలంగాణ-పినపాక నియోజకవర్గ ప్రతినిధి)అశ్వాపురం అక్టోబర్ 14:-** చింతిర్యాల కాలనీ గ్రామపంచాయతీలో RWS డిఈ శ్రీనివాస రావు, ఏఈ కిషోర్ సందర్శించి తాగునీటి సమస్యపై ఎటువంటి ఇబ్బందులు తలెత్తిన మా దృష్టికి తీసుకొని వస్తే తక్షణమే పరిష్కరిస్తామని తెలియజేయడం జరిగింది గ్రామపంచాయతీ కార్యాలయాన్ని సందర్శించి పైప్ లైన్ మంచినీటి సరఫరా చూడడం జరిగింది అలాగే చింతిర్యాల గూడెం స్కూల్ నందు పిల్లలకు తాగునీటి సమస్య ఉన్నదని తెలియజేసిన వెంటనే తక్షణ పరిష్కారం కోసం మోటార్ వేయించి పైపులైను ఏర్పాటు చేయమని తెలియజేశారు గ్రామంలో మంచినీటి సమస్య లేకుండా చూడాలని తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వెన్న అశోక్ కుమార్ పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబానికి వైద్య భరోసా.. వాళ్లేపోగు వెంకటేశ్వర్లుకు రూ.5 లక్షల ఎల్ఓసీ అందజేసిన పినపాక ఎమ్మెల్యే, పాయం వెంకటేశ్వర్లు



**పినపాక అక్టోబర్ 14 పోరు తెలంగాణ జిల్లా ప్రతినిధి కూరపాటి దాసు :** పినపాక మండలం పొట్లపల్లి గ్రామానికి చెందిన వాళ్లేపోగు వెంకటేశ్వర్లు అనారోగ్యంతో బాధపడుతున్న నేపథ్యంలో, ఆయన వైద్య చికిత్స నిమిత్తం రూ.5 లక్షల విలువైన ఎల్ఓసీని పినపాక ఎమ్మెల్యే, తెలంగాణ శాసనసభ ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్మన్ పాయం వెంకటేశ్వర్లు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అందజేశారు. ఆర్థిక ఇబ్బందుల కారణంగా వైద్య చికిత్స పొందడంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద కుటుంబాలకు అండగా నిలవాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ప్రభుత్వం ఆర్థిక సహాయాన్ని అందిస్తోందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. అనారోగ్యంతో బాధపడుతున్న వారికి మెరుగైన వైద్య చికిత్స అందించేందుకు ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహాయం ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం పేదల సంక్షేమం, ఆరోగ్య పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తూ ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. ఆపదలో ఉన్న పేద కుటుంబాలకు అండగా నిలవడం, వారికి అవసరమైన సహాయం అందించడం ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ప్రజలకు వైద్యపరమైన ఇబ్బందులు ఎదురైనప్పుడు అర్హత మేరకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆర్థిక సహాయం పొందవచ్చని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా ప్రయోజనం చేకూరేలా కృషి చేస్తామని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు భరోసా చ్చారు. ఈ కార్యక్రమంలో పొట్లపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ మద్దెల సమ్మయ్య, మాజీ సర్పంచ్ తోలేం కళ్యాణి, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు తోలేం కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## మతి స్థిమితం లేని యువతని కుటుంబ సభ్యులకు అప్పగించిన పో త్కపల్లి పోలీసులు



**పోరు తెలంగాణ ఓదెల ప్రతినిధి రవీంద్ర చారి :** పెద్దపల్లి జిల్లా ఓదెల గ్రామంలో మంగళవారం రాత్రి మతిస్థిమితం లేని యువతి తిరుగుతుందని ఓదెల సర్పంచ్ కనికిరెడ్డి సతీష్ పోత్కాపల్లి ఎస్ఐ సనత్ రెడ్డి కి సమాచారం అందించగా ఎస్ఐ సూచనలతో అక్కడికి వెళ్లిన బ్లూకోల్ట్ కానిస్టేబుల్ శివశంకర్ , యువతి వివరాలు కనుక్కొనగా వరంగల్ కు చెందిన యువతి గా గుర్తించి . వారి బంధువులకు సమాచారం అందించి, మతి స్థిమితం లేని యువతిని వారి కుటుంబ సభ్యులకు క్షేమంగా అప్పగించారు.

## భూభారతి మాడ్యూల్‌పై తహసిల్దార్లకు అవగాహన ఉండాలి

జూమ్ సమీక్షలో కలెక్టర్ ఆదేశాలు....





**పోరు తెలంగాణ అక్టోబర్ 14: కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి :** కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన భూభారతి నూతన మాడ్యూల్‌లోని అంశాలపై తహసిల్దార్లు పూర్తి అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ కె.హరిత సూచించారు. బుధవారం జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎం.డేవిడ్, జిల్లా రెవెన్యూ అధికారి దాసరి వేణుతో కలిసి జూమ్ ద్వారా తహసిల్దార్లతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, భూభారతి మాడ్యూల్‌లో అనేక రకాల సవరణలకు అవకాశం కల్పించారని, వాటన్నింటిపై అధికారులకు అవగాహన ఉండాలని అన్నారు. సవరణలకు సంబంధించిన రికార్డులను సమర్పించాల్సి ఉంటుందని, ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. ప్రస్తుతం భూభారతిలో కౌటాల, చింతలమానేపల్లి మండలాల్లో ఎక్కువ దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయని, వాటిని త్వరగా పరిష్కరించాలని ఆదేశించారు. వివిధ ధ్రువపత్రాల జారీలో జాప్యం లేకుండా, నిబంధనల ప్రకారం పరిశీలించి గడువులోగా అందించాలన్నారు. సాదా బైనామా దరఖాస్తుల పరిష్కారాన్ని వేగవంతం చేయాలని, భూముల రీ-సర్వేపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. ఓటరు జాబితా సమగ్ర సవరణ ప్రక్రియను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని సూచించారు.

## దొమ్మేటి ఏడుకొండలుకు రూ.5 లక్షల ఎల్ఓసీ అందజేసిన పినపాక ఎమ్మెల్యే పాయం



**భద్రాద్రి కొత్తగూడెం,(పోరు తెలంగాణ-పినపాక నియోజకవర్గం ప్రతినిధి) మణుగూరు అక్టోబర్ 14 :-** మణుగూరు మండలం సుందరయ్య నగర్‌కు చెందిన దొమ్మేటి ఏడుకొండలుకు వైద్య చికిత్స నిమిత్తం రూ.5 లక్షల విలువైన ఎల్ఓసీ (లెటర్ ఆఫ్ క్రెడిట్)ని పినపాక ఎమ్మెల్యే, తెలంగాణ శాసనసభ ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్మన్ పాయం వెంకటేశ్వర్లు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అందజేశారు. ఆపదలో ఉన్న పేద కుటుంబాలకు అండగా నిలుస్తూ, మెరుగైన వైద్య చికిత్స పొందేందుకు ఆర్థిక సహాయం అందించడంలో ప్రజా ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతోందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఆర్థిక ఇబ్బందుల కారణంగా వైద్య చికిత్స చేయించుకోలేని నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ప్రభుత్వం అందిస్తున్న సహాయం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం పేదల సంక్షేమానికి పెద్దపీట వేస్తూ, అర్హులైన వారికి అవసరమైన సహాయాన్ని అందిస్తోందని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణకు, ఆపదలో ఉన్న కుటుంబాలకు అండగా నిలిచేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. ప్రజలకు ఏదైనా ఆపద ఎదురైనప్పుడు అధైర్యపడకుండా ప్రభుత్వ సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని, అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మణుగూరు మండల కాంగ్రెస్ అధ్యక్షులు పీరినాకి నవీన్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కురం రవి ముదిరాజ్, చిట్టి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## కౌటాల తహసిల్దార్ కార్యాలయంలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

భూ సమస్యలను త్వరగా పరిష్కరించాలని ఆదేశం....



**పోరు తెలంగాణ అక్టోబర్ 14: కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి :** కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాలోని భూ సమస్యలను రికార్డులతో సరిచూసి, క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి త్వరగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కె.హరిత అధికారులను ఆదేశించారు. బుధవారం కౌటాల మండల తహసిల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా సందర్శించిన ఆమె, ఉద్యోగుల హాజరు పట్టిక, రికార్డు గది, భూభారతి ఫైళ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, భూ సమస్యలపై వచ్చే దరఖాస్తులను క్షేత్రస్థాయిలో విచారించి, రికార్డులను పరిశీలించి సత్వరమే పరిష్కరించాలని సూచించారు. ఈ కార్యాలయంలో సిబ్బంది ఎక్కువ మంది ఉన్నందున దరఖాస్తుల పరిశీలన, విచారణ, పరిష్కార ప్రక్రియను వేగంగా పూర్తి చేయాలని అన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రీ సర్వేను సమర్థవంతంగా నిర్వహించి, నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. సర్వే రోజున రైతులు హాజరయ్యేలా ముందుగానే నోటీసులు అందించాలని సూచించారు. ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియను గడువులోగా 100 శాతం పూర్తి చేయాలని, అర్హులైన ప్రతి ఒక్కరి పేరు జాబితాలో ఉండాలని కలెక్టర్ స్పష్టం చేశారు. మ్యాపింగ్ కాని, అనమలీస్ జాబితాలోని ఓటర్లందరికీ నోటీసులు జారీ చేసి, నిబంధనల ప్రకారం ధ్రువపత్రాలు స్వీకరించాలన్నారు. ఈ నెల 15, 16 తేదీల్లో జిల్లాలోని పోలింగ్ కేంద్రాల్లో శిబిరాలు నిర్వహించి, ఫారం 6 దరఖాస్తులు స్వీకరించాలని ఆదేశించారు.

# తెలంగాణ రాష్ట్ర మాల సంఘాల జేఏసీ కో-చైర్మన్‌గా పూల రవీందర్

ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా రాజీలేని పోరాటం

మాలల ఐక్యత, అంబేద్కర్ ఆశయాల సాధనే లక్ష్యం





**కొత్తగూడెం ఆర్సీ, అక్టోబర్ 14(పోరు తెలంగాణ ప్రతినిధి,జివిరత్నం):** తెలంగాణ రాష్ట్ర మాల సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ) రాష్ట్ర కో-చైర్మన్‌గా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు చెందిన మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు పూల రవీందర్ నియమితులయ్యారు. హైదరాబాద్‌లోని బషీర్‌బాగ్ క్లబ్‌లో మంగళవారం సాయంత్రం నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర మాల సంఘాల జేఏసీ సమావేశంలో నూతన కమిటీని ఏర్పాటు చేసి, ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. జేఏసీ రాష్ట్ర చైర్మన్‌గా చెరుకు రామచందర్ ఎన్నికయ్యారు.

**రాష్ట్రస్థాయిలో కీలక బాధ్యతలు చేపట్టిన పూల**

రవీందర్‌కు పలువురు మాల సంఘాల నాయకులు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి రాష్ట్ర కో-చైర్మన్‌గా బాధ్యతలు అప్పగించిన మాల సంఘాల నాయకులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యంగా జేఏసీ చైర్మన్ చెరుకు రామచందర్, వర్కింగ్ ప్రెసిడెంట్ మంత్రి నరసింహారావు, కనకయ్యకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

**మాలల హక్కుల పరిరక్షణకు రాజీలేని పోరాటం**

తెలంగాణ రాష్ట్రంలో మాలలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని పూల రవీందర్ స్పష్టం చేశారు. ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా, రోస్టర్ పాయింట్ల విషయంలో మాలలకు జరుగుతున్న అన్యాయంపై రాజీలేని పోరాటం సాగిస్తానని ప్రకటించారు. మాలల హక్కుల పరిరక్షణ కోసం రాష్ట్రవ్యాప్తంగా సంఘాలను సమన్వయం చేస్తూ, సామాజిక న్యాయం సాధించే దిశగా ముందుకు సాగుతానని పేర్కొన్నారు.

**మాలల ఐక్యతే బలం.. అంబేద్కర్ ఆశయాలే మార్గం**

మాలలందరినీ ఐక్యంగా ముందుకు నడిపించడం, సంఘాల మధ్య సమన్వయాన్ని పెంపొందించడం తన ప్రధాన లక్ష్యమని రవీందర్ తెలిపారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయాలను ఆచరణలోకి తీసుకురావడానికి, సమానత్వం, సామాజిక న్యాయం, హక్కుల సాధన కోసం నిరంతరం కృషి చేస్తానని వెల్లడించారు. ఈ సమావేశంలో తెలంగాణ రాష్ట్రంలోని వివిధ మాల సంఘాల అధ్యక్షులు, నాయకులు, ప్రతినిధులు పాల్గొన్నారు.

## మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

46వ డివిజన్ కార్పొరేటర్ కొత్వాల విమలాదేవి



**కొత్తగూడెం ఆర్సీ/పాల్వంచ, అక్టోబర్ 14(పోరు తెలంగాణ ప్రతినిధి,జివిరత్నం) :** మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తూ ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి చెందాలని పాల్వంచ 46వ డివిజన్ కార్పొరేటర్ కొత్వాల విమలాదేవి అన్నారు. మహిళా సంక్షేమం, సాధికారత కోసం రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకొని అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని ఆమె పిలుపునిచ్చారు. పాత పాల్వంచ గడియకట్టలో బుధవారం పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా), కరుణశ్రీ పేద ప్రాంత సమాఖ్య ఆధ్వర్యంలో నిర్వహించిన సర్వసభ్య సమావేశానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మహిళలు స్వయం ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకొని ఆర్థిక స్వావలంబన సాధించాలని, కుటుంబ అభివృద్ధితో పాటు సమాజ ప్రగతిలోనూ కీలక పాత్ర పోషించాలని సూచించారు. మహిళల అభ్యున్నతికి ప్రభుత్వం అందిస్తున్న సహకారాన్ని సద్వినియోగం చేసుకుంటూ తమ జీవన ప్రమాణాలను మెరుగుపరుచుకోవాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన కార్పొరేటర్ కొత్వాల విమలాదేవిని మహిళా సమాఖ్య సభ్యులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మెప్మా కమ్యూనిటీ ఆర్గనైజర్ బి. సరిత, ఆర్పీ వై. అరుణకుమారి, కరుణశ్రీ సమాఖ్య అధ్యక్షురాలు జి. ఆదిలక్ష్మి, కార్యదర్శి షేక్ షాహీన్, కోశాధికారి ఎస్. కనకరాణి, సమాఖ్య సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ధర్మారం గ్రామ పంచాయతీలో వీబీజీ రామ్‌జీ సామాజిక తనిఖీ గ్రామసభ



**పోరు తెలంగాణ మంచిర్యాల జిల్లా అక్టోబర్ 14 :** భీమారం మండలం, ధర్మారం గ్రామ పంచాయతీలో వీబీజీ రామ్‌జీ పథకానికి సంబంధించి సామాజిక తనిఖీ (సోషల్ ఆడిట్ ) గ్రామసభ నిర్వహించారు. ఈ గ్రామసభ భీమారం మండల ఎంపీడీఓ వీణా , ఏపీవో జీనత్ , ధర్మారం గ్రామ సర్పంచ్ దాసరి మణిదీపక్ ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ అభివృద్ధి పనులు, పథకం అమలు తీరు, పనుల వివరాలు తదితర అంశాలపై చర్చిస్తూ, గ్రామ ప్రజలు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు తెలియజేసేలా ప్రశ్నోత్తరాల కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, ప్రజాప్రతినిధులు, పంచాయతీ కార్యదర్శి శ్రవణ్ కుమార్ , వార్డు సభ్యులు,ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## నవదుర్గామాత సేవాసమితి ఆధ్వర్యంలో అన్నప్రసాద కార్యక్రమం



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 14(పోరు తెలంగాణ న్యూస్:) :** కామారెడ్డి జిల్లా పాల్వంచ మండలం వాడి గ్రామంలో దసరా ఉత్సవాల సందర్భంగా దుర్గామాత ప్రతిష్ట ఏర్పాటు చేసిన సందర్భంగా నవదుర్గామాత సేవాసమితి ఆధ్వర్యంలో మహా అన్నదానశీ నిర్వహించారు. అన్నప్రసాద కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నిమ్మల చిన్నోళ్ల నర్సారెడ్డి ట ధోని ఊ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమ్మవారి భక్తులకు నిర్వహించిన అన్నప్రసాద కార్యక్రమంలో భాగస్వాములు అవుతు తమ వంతుగా అమ్మవారి సేవలో పాల్గొనడం సంతోషంగా ఉన్నదని తెలిపారు.

## ఘనంగా మెగా సుప్రీం హీరో సాయి దుర్గా తేజ్ పుట్టినరోజు వేడుకలు

ఆలయాల్లో ప్రత్యేక పూజలు.. యాచకులకు అల్పాహార పంపిణీ

పాల్వంచ మెగా ఫ్యాన్స్ అధ్యక్షుడు ఖాసీం ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు





**కొత్తగూడెం ఆర్సీ/పాల్వంచ, అక్టోబర్ 14(పోరు తెలంగాణ ప్రతినిధి,జివిరత్నం):** మెగా సుప్రీం హీరో సాయి దుర్గా తేజ్ పుట్టినరోజు సందర్భంగా పాల్వంచ మెగా ఫ్యాన్స్ అధ్యక్షుడు ఖాసీం ఆధ్వర్యంలో గురువారం ప్రత్యేక పూజలు, సేవా కార్యక్రమాలు నిర్వహించారు. అభిమాన హీరో ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు జీవించాలని ఆకాంక్షిస్తూ అభిమానులు భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు. ఈ సందర్భంగా పాల్వంచ పరిధిలోని లక్ష్మీదేవిపల్లిలో ఉన్న పంచముఖ అభయ ఆంజనేయస్వామి ఆలయంలో తమలపాకుల పూజ నిర్వహించారు. అనంతరం సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి, సాయి దుర్గా తేజ్‌కు మంచి భవిష్యత్తు కలగాలని ప్రార్థించారు. పుట్టినరోజు వేడుకలను సేవా దృక్పథంతో నిర్వహిస్తూ యాచకులకు అల్పాహారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మెగా ఫ్యాన్స్ అధ్యక్షుడు ఖాసీం మాట్లాడుతూ, సాయి దుర్గా తేజ్ ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకుంటూ నిండు నూరేళ్లు సంపూర్ణ ఆరోగ్యంతో జీవించాలని భగవంతుడిని మనస్ఫూర్తిగా ప్రార్థించినట్లు తెలిపారు. తన నటనతో మరిన్ని విజయవంతమైన తెలుగు చిత్రాలను అందిస్తూ, తెలుగు చిత్ర పరిశ్రమలో సరికొత్త రికార్డులు సృష్టించాలని ఆకాంక్షించారు. అభిమానుల ప్రేమాభిమానాలతో ఆయన మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భాషా, గురు, సాయి దుర్గా ప్రసాద్, సారయ్య, సందీప్, మస్తాన్, నాగరాజు తదితర మెగా అభిమానులు పాల్గొన్నారు.

## హీరో సుమన్ చేతుల మీదుగా ఇంటర్నేషనల్ వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్ అవార్డు అందుకున్న డాక్టర్ కొమ్ము అశోక్ యాదవ్



**పోరు తెలంగాణ మంచిర్యాల జిల్లా, అక్టోబర్ 14 :** రామోజీ ఫిలిం సిటీ లో కరాటే బ్లాక్ బెల్ట్ స్టంట్ మాస్టర్ సినీ హీరో సుమన్ చేతుల మీదుగా రాష్ట్ర గొర్రెల మేకల పెంపకం వృత్తి దారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొమ్ము అశోక్ యాదవ్ ఇంటర్నేషనల్ వరల్డ్ బుక్ ఆఫ్ అవార్డ్ అనుకున్నాడు. ఈ సందర్భంగా అశోక్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ఆపదలో ఆదుకునే ఆపద్బాంధవుడు నిరుపేదల పెన్నిధి హీరో సుమన్ సినిమా వెండితెరపై తన అద్భుతమైన నటనతో కళ్ళు చెదిరే మార్షల్ ఆర్ట్స్ ఫైట్స్ తో అప్పట్లో ఒక ఊపు ఊపిన భక్తి రస చిత్రాల్లో అన్నమయ్య రామదాసు వెంకటేశ్వర స్వామి శ్రీరాముడు లా దేవుడి రూపంలో ప్రేక్షకుల హృదయాల్లో దేవుని రూపానికి ప్రతిరూపంగా శాశ్వత స్థానాన్ని సంపాదించిన యాక్షన్ నుండి ఆధ్యాత్మికత వరకు ప్రతి పాత్ర కు జీవం పోసిన వెండితెర రారాజు చేతుల మీదుగా అవార్డు తీసుకోవడం అదృష్టంగా భావిస్తున్నామని అన్నారు అనంతరం హీరో సుమన్ మాట్లాడుతూ సామాజిక సేవలో ఇంటర్నేషనల్ వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్ అవార్డు అందుకోవడం సామాన్య విషయం కాదు అని డాక్టర్ కొమ్ము అశోక్ యాదవ్ ని అభినందిస్తూ ఇలాంటి సామాజిక సేవా కార్యక్రమాలు మరిన్ని చేయాలని కోరాడు. ఈ కార్యక్రమంలో మేనేజర్ వెంకట రావు శివ కొండల్ డాక్టర్ ఎం.కె రాజేష్ పాల్గొన్నారు

## బెజ్జాల గ్రామంలో సమగ్ర భూ సర్వే అవగాహన సదస్సు గ్రామ సభ నిర్వహణ





**పోరు తెలంగాణ మంచిర్యాల జిల్లా అక్టోబరు 14 :** జైపూర్ మండలం బెజ్జాల గ్రామ పంచాయతీలో సర్పంచ్ వేముల స్రవంతి అధ్యక్షతన సమగ్ర భూ సర్వే అవగాహన సదస్సులో భాగంగా గ్రామ సభ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఏడీ శ్రీనివాస్ , ఎంపీడీవో బాపూ రావు , ఎంఆర్ఓ వనజా రెడ్డి , డిప్యూటీ తహసీల్దార్ సంతోష్, సర్వేయర్ రామస్వామి , ఆర్ఐ తిరుపతి , జీపీఓ రాజశేఖర్ , పంచాయతీ కార్యదర్శి రామాదేవి , పంచాయతీ సిబ్బంది, గ్రామ అధికారులు, రైతులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు. ఈ గ్రామ సభలో క్రింది అంశాలు చర్చించారు. సమగ్ర భూ సర్వే: భూ సర్వేకు సంబంధించిన అంశాలపై గ్రామ ప్రజలకు, రైతులకు అవగాహన కల్పించడం జరిగింది. ఇంకుడు గుంతలు: ఇంకుడు గుంతల నిర్మాణానికి అనువైన స్థలాలను గుర్తించి మార్కింగ్ చేయడం జరిగింది. ప్లాస్టిక్ మరియు ఘన వ్యర్థాల నిర్వహణ 2026: ప్లాస్టిక్ వ్యర్థాలు, ఘన వ్యర్థాల సేకరణ, వేరు చేయడం మరియు సరైన విధంగా పారవేయడం వంటి అంశాలపై అవగాహన కల్పించడం జరిగింది. వీబీజీ రామ్ జీ (వీబీజీ రామ్ జీ ): పథకానికి సంబంధించిన వివరాలను తెలియజేసి, ఉపాధి పనుల్లో కూలీల సంఖ్య పెరిగేలా కృషి చేయాలని వివరించడం జరిగింది. ఈ గ్రామ సభ ద్వారా సమగ్ర భూ సర్వే, ఇంకుడు గుంతల నిర్మాణం, ఉపాధి హామీ పనులు మరియు గ్రామ పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది.

## కిష్టంపేటలో ఘనంగా దేవి నవరాత్రి ఉత్సవాలు



**పోరు తెలంగాణ మంచిర్యాల జిల్లా అక్టోబర్ 14 :** చెన్నూరు మండలం కిష్టంపేట గ్రామంలో దేవీ నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా మండపాలను అందంగా విద్యుత్ దీపాలతో అలంకరించారు. నవరాత్రి ఉత్సవాలలో భాగంగా అమ్మవారిని వివిధ రూపాలలో పూజిస్తున్నారు. నవరాత్రి ఉత్సవాలలో భాగంగా బుధవారం అన్నసంతర్పణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. మండపం దగ్గర ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది.

# రామన్నగూడెంలో భూ రీ సర్వేను పది రోజుల్లో పూర్తి చేయాలి: జిల్లా కలెక్టర్ అంకిత్





**అశ్వరావుపేట అక్టోబర్ 14 పోరు తెలంగాణ జిల్లా ప్రతినిధి కూరపాటి దాసు :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండలం రామన్నగూడెంలో భూ రీ సర్వేను పది రోజుల్లో పూర్తి చేయాలని, అశ్వారావుపేటలో నిర్మిస్తున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణ పనులను వేగవంతం చేసి నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అంకిత్ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టర్ అశ్వారావుపేట మండలం రామన్నగూడెం రెవెన్యూ పరిధిలో భూ రీ సర్వే పనులను, అశ్వారావుపేటలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఆయా పనుల పురోగతిని సమీక్షించి సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. రామన్నగూడెం రెవెన్యూ పరిధిలో కొనసాగుతున్న భూ రీ సర్వే పనులను పరిశీలించిన కలెక్టర్, సర్వే నంబర్లు, గ్రామ సరిహద్దులు, రెవెన్యూ భూములు, అటవీ భూములకు సంబంధించిన వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. సుమారు 600 ఎకరాల విస్తీర్ణంలో భూ రీ సర్వే పనులు కొనసాగుతున్నాయని, సుమారు 8 కిలోమీటర్ల పరిధిలో గ్రామ సరిహద్దులను నిర్ధారించే ప్రక్రియ చేపడుతున్నామని సర్వేయర్లు వివరించారు. గత వారం గ్రామసభ నిర్వహించి గ్రామ సరిహద్దుల నిర్ధారణకు సంబంధించిన పనులు ప్రారంభించినట్లు తెలిపారు. రెవెన్యూ, అటవీ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ భూముల విస్తీర్ణం, గ్రామ సరిహద్దులు, అటవీ బ్లాక్‌ల వివరాలను క్షేత్రస్థాయిలో ఖచ్చితంగా నమోదు చేయాలని తెలిపారు. గతంలో జారీ చేసిన ఉత్తర్వులు, పట్టాలు, గెజిట్ నోటిఫికేషన్లు, అందుబాటులో ఉన్న పాత భూ రికార్డులను సేకరించి ప్రస్తుత రికార్డులతో సరిపోల్చాలని సూచించారు. అనంతరం అశ్వారావుపేటలో నిర్మిస్తున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణ పనులను కలెక్టర్ పరిశీలించారు. భవన నిర్మాణ ప్రణాళిక, పనుల పురోగతి, విద్యార్థులకు కల్పించనున్న వసతులు, నిర్మాణ పనులు పూర్తి చేసే గడువుపై ఇంజినీరింగ్ అధికారులను, కాంట్రాక్టర్‌ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. పనుల్లో జాప్యం లేకుండా నిర్మాణాన్ని వేగవంతం చేసి, నాణ్యతా ప్రమాణాలను పాటిస్తూ నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. పాఠశాలలో శాఖాహారం, మాంసాహారం వంటశాలలను వేర్వేరుగా ఏర్పాటు చేస్తున్నట్లు అధికారులు వివరించారు. విద్యార్థుల కోసం డైనింగ్ హాల్, సుమారు 1,000 మంది కూర్చునే సామర్థ్యంతో ఆడిటోరియం, టేబుల్ టెన్నిస్, చెస్, క్యారమ్స్ వంటి ఇండోర్ క్రీడలకు ప్రత్యేక గదులు, బ్యాడ్మింటన్‌తో పాటు ఇతర క్రీడలకు అవసరమైన సదుపాయాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. ఆరో తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు చదివే విద్యార్థులకు అనుగుణంగా అన్ని వసతులు ఏర్పాటు చేస్తున్నామని వివరించారు. ఇంజినీరింగ్ అధికారులు, కాంట్రాక్టర్ సమన్వయంతో పనిచేస్తూ నిర్దేశించిన గడువులోగా పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ పర్యటనలో తహసీల్దార్ బి కిషోర్ తో పాటు సంబంధిత రెవెన్యూ, సర్వే, అటవీ, ఇంజినీరింగ్ శాఖల అధికారులు, కాంట్రాక్టర్ తదితరులు పాల్గొన్నారు.

# చెరువు కట్ట నుండి,వైకుంఠధామానికి విద్యుత్తు వెలుగులు

అభివృద్ధి పథంలో దూసుకుపోతున్న జీలకుంట గ్రామం

ఎమ్మెల్యేకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన

గ్రామ సర్పంచ్ రాగిడి మంగ శ్రీనివాసరెడ్డి



**పోరు తెలంగాణ ఓదెల ప్రతినిధి రవీంద్ర చారి :** పెద్దపల్లి జిల్లా ఓదెల మండలం జీలకుంట గ్రామంలో స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ చింతకుంట విజయ రమణారావు చొరవతో రెండున్నర కోట్లతో ఇటీవల జీలకుంట చెరువు కట్టపై బిటీ రోడ్డు వేసిన విషయం తెలిసినదే గ్రామ అభివృద్ధి కోసం గ్రామ ప్రజల కోసం ఎమ్మెల్యే విద్యుత్ సౌకర్యం కోసం 4 లక్షలు మంజూరు చేయగా 22 స్తంభాలతో చెరువు కట్ట నుండి వైకుంఠధామానికి విద్యుత్తు వెలుగులు అందించారు సర్పంచ్ రాగిడి మంగ శ్రీనివాసరెడ్డి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా వైకుంఠధామం నిర్మించి విద్యుత్ సౌకర్యం లేక అంత్యక్రియలకు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు గ్రామ ప్రజలు . చెరువుకట్టపై విద్యుత్తు లేకపోవడంతో రాత్రివేళ రైతులు పొలాలకు వెళ్లే సమయంలో అనేక ఇబ్బందులకు గురైనారని , బతుకమ్మ నిమజ్జనం వేల చెరువు కట్టపై విద్యుత్ సౌకర్యం లేకపోవడంతో మహిళలు ఇబ్బందులు పడ్డారని తెలిపారు సర్పంచ్ ప్రత్యేక శ్రద్ధతో విద్యుత్ సౌకర్యం కోసం విద్యుత్ శాఖ వారిని సంప్రదించి బతుకమ్మ పండుగ లోపు విద్యుత్ అధికారులతో వేగంగా పనులు పూర్తి చేశారు అడిగిన వెంటనే ఎమ్మెల్యే ప్రజల సౌకర్యార్థం నిధులు మంజూరు చేయించారు. గ్రామానికి ఉపయోగపడే పూర్తయిన అభివృద్ధి కార్యక్రమాలు ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేయిస్తానన్నారుఎమ్మెల్యేకు గ్రామ ప్రజల తరఫున సర్పంచి రాగిడి మంగా శ్రీనివాస్ రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. సకాలంలో విద్యుత్ అధికారులు ఏడి రవీందర్, డి ఈ వీరబ్రహ్మం, ఏ ఈ మోహన్ స్పందించి వేగంగా పనులు పూర్తి చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు .

# మణుగూరు పట్టణ అభివృద్ధికి మరో ముందడుగు



రూ.1.75 కోట్లతో సెంట్రల్ లైటింగ్ ప్రారంభించిన

పినపాక ఎమ్మెల్యే, పాయం వెంకటేశ్వర్లు



**మణుగూరు అక్టోబర్ 14 పోరు తెలంగాణ జిల్లా ప్రతినిధి కూరపాటి దాసు :** మణుగూరు మున్సిపాలిటీ పరిధిలో పట్టణ అభివృద్ధిలో భాగంగా జూనియర్ కళాశాల నుంచి రైల్వే గేట్ వరకు రూ.1 కోటి 75 లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన సెంట్రల్ లైటింగ్‌ను బుధవారం పినపాక ఎమ్మెల్యే, తెలంగాణ శాసనసభ ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్మన్ పాయం వెంకటేశ్వర్లు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. మణుగూరు పట్టణాన్ని మరింత సుందరంగా తీర్చిదిద్దడంతో పాటు ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడమే లక్ష్యంగా అభివృద్ధి పనులకు ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. పట్టణంలోని ప్రధాన రహదారులపై సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయడం వల్ల రాత్రి వేళల్లో వెలుతురు పెరిగి, ప్రజలకు మరింత సౌకర్యవంతంగా ఉంటుందని పేర్కొన్నారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని రహదారులు, వీధి దీపాలు, ఇతర మౌలిక సదుపాయాల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో, పినపాక నియోజకవర్గంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తున్నామని వెల్లడించారు. మణుగూరు పట్టణాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు ప్రజాప్రభుత్వం కట్టుబడి ఉందని, ప్రజలకు మెరుగైన వసతులు కల్పించడమే తమ లక్ష్యమని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో, మండల అధ్యక్షులు పిరినాకి నవీన్, టౌన్ అధ్యక్షులు కురం రవి ముదిరాజ్, జిల్లా ముఖ్య నాయకులు, సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, ముఖ్య నాయకులు, మహిళా అధ్యక్షురాలు, మహిళా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## ఉషన్న పల్లి లోఘనంగా

# దేవి నవరాత్రి ఉత్సవాలు





**పోరు తెలంగాణ ఓదెల ప్రతినిధి రవీంద్ర చారి :** కాల్వ శ్రీరాంపూర్ మండలం ఊసన్నపల్లి గ్రామంలో దేవీ నవరాత్రి ఉత్సవాలను భవాని భక్తులు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా మండపాలను అందంగా విద్యుత్ దీపాలతో అలంకరించారు. భక్తిశ్రద్ధలతో నవరాత్రి ఉత్సవాలలో భాగంగా అమ్మవారిని వివిధ రూపాలలో పూజిస్తున్నారు. నవరాత్రి ఉత్సవాలు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. మండపం దగ్గర భక్తులతో ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. కరీంనగర్ మహాశక్తి దేవాలయంలో కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ ని భవాని భక్తులు మర్యాదపూర్వకంగా కలిశారు శ్రీ దుర్గా మాత భవాని భక్తులు ధరణి మణికంఠ ఆచార్యులు, ముంజల శ్రీనివాస్, మేడిద సంపత్, రాము, లక్ష్మణ్, భవాని, డాక్టర్ శీను, మంద తిరుపతి రెడ్డి, ముష్కే గణేష్, శివ తదితరులు ఉన్నారు.

# పిసిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బతుకమ్మ చీరల పంపిణీ

**జన్నారం అక్టోబర్ 14 పోరు తెలంగాణ :** జన్నారం-పొనకల్ పరిధిలోని గాంధీనగర్‌లో పిసిఆర్ (పూర్ణచందర్రావు) ఫౌండేషన్ ఆధ్వర్యంలో బతుకమ్మ పండుగ సందర్భంగా మహిళలకు చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ వ్యవస్థాపకులు ముడుగు ప్రవీణ్ చేతుల మీదుగా 200 చీరలను మహిళలకు అందజేశారు. బతుకమ్మ పండుగను ఆనందంగా జరుపుకోవాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పీసీఆర్ ఫౌండేషన్ సభ్యులు, నోముల రాజ్ కుమార్, కానగంటి దేవయ్య, యాదగిరి కృష్ణారావు, సకినాల భూమేష్ , దుర్గం తిరుపతి, మహిళలు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.



# శభాష్ అశ్వాపురం పోలీస్

సీఐ సిలివేరు ఎల్లయ్య చొరవతో.

24 గంటల్లోనే మొబైల్ పట్టివేత.



**భద్రాద్రి కొత్తగూడెం,(పోరు తెలంగాణ-పినపాక నియోజకవర్గ ప్రతినిధి-వల్లెపోగు రాము)అశ్వాపురం అక్టోబర్ 14:-** అశ్వాపురం మండలం, అమీర్ధ కాలనీ గ్రామానికి చెందిన షేక్. పాషా మొబైల్ ఫోన్ నిన్న సాయంత్రం మార్కెట్ రోడ్ నందు పోవడం జరిగింది. అందులో అతి ముఖ్యమైన లావాదేవీలు మరియు డాక్యుమెంట్స్ సంబంధించిన డేటా కలదు.ఇట్టి విషయాన్ని ఉదయం అశ్వాపురం పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు చేయగా అశ్వాపురం పోలీసు వారు అత్యంత చాకచక్యంతో మొబైల్ ఫోన్ పట్టుకోవడం జరిగింది. ఈ మొబైల్ ఫోన్ పోగొట్టుకున్న వ్యక్తిని పిలిచి తన మొబైల్ ఫోను తనకు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా మొబైల్ ఫోన్ యజమాని అశ్వాపురం పోలీస్ శాఖ వారికి ప్రత్యేక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గద్దల. రామకృష్ణ,షేక్. నయీమ్, షేక్. నజీర్ సోను మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# రవిచంద్ర హత్య కేసులో నిందితుడి అరెస్ట్

హత్యకు సంబంధించిన వివరాలను వెల్లడిస్తున్న మణుగూరు డిఎస్పి



**భద్రాద్రి కొత్తగూడెం,(పోరు తెలంగాణ-పినపాక నియోజకవర్గం ప్రతినిధి-వల్లెపోగు రాము)కరకగూడెం అక్టోబర్ 14:** కరకగూడెం మండలం కలువల నాగారం గ్రామానికి చెందిన బాధావత్ రవిచంద్ర హత్య కేసును పోలీసులు ఛేదించారు. ఈ కేసులో నిందితుడు మహమ్మద్ ఇమ్రాన్‌ను పోలీసులు అరెస్టు చేశారు. రూ.80 వేల అప్పు విషయంలో ఇద్దరి మధ్య తలెత్తిన వివాదమే హత్యకు కారణమని పోలీసులు వెల్లడించారు. ఈ నెల 11న రాత్రి రవిచంద్రను మోటార్‌సైకిల్‌పై గ్రామ శివారుకు తీసుకెళ్లిన ఇమ్రాన్.. బెల్టుతో గొంతు బిగించి హత్య చేసినట్లు దర్యాప్తులో గుర్తించారు. ఈ ఘటనపై మృతుడి తల్లి బాధావత్ విజయ అక్టోబర్ 12న పోలీసులకు ఫిర్యాదు చేయగా, కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. అక్టోబర్ 14న నిందితుడిని అతని ఇంటి వద్ద అరెస్టు చేసిన పోలీసులు, హత్యకు ఉపయోగించిన మోటార్‌సైకిల్‌తో పాటు రెండు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం నిందితుడిని జ్యుడీషియల్ రిమాండ్ నిమిత్తం కోర్టుకు తరలించామని మణుగూరు డిఎస్పి తెలిపారు. ఈ కార్యక్రమంలో కరకగూడెం ఎస్సై, ఏడుళ్ల బయ్యారం సీఐ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# అప్పు తిరిగి చెల్లించే విషయంలో వివాదం వ్యక్తిని హత్య చేసిన నిందితుడి అరెస్ట్



**కొత్తగూడెం అక్టోబర్ 14 పోరు తెలంగాణ జిల్లా ప్రతినిధి కూరపాటి దాసు :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కరకగూడెం పోలీస్ స్టేషన్ పరిధిలో అప్పు లావాదేవీలకు సంబంధించిన వివాదం నేపథ్యంలో ఒక వ్యక్తిని హత్య చేసిన కేసులో నిందితుడిని పోలీసులు అరెస్ట్ చేసి, న్యాయస్థానం ముందు హాజరుపరిచారు. కలువల నాగారం గ్రామానికి చెందిన బాధావత్ విజయ తన కుమారుడు బాధావత్ రవిచంద్రను కరకగూడెం గ్రామానికి చెందిన మహమ్మద్ ఇమ్రాన్ హత్య చేసినట్లు ఈ నెల 12న కరకగూడెం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. పోలీసుల దర్యాప్తులో మృతుడు రవిచంద్ర నిందితుడు ఇమ్రాన్‌కు రూ.80,000 అప్పుగా ఇచ్చినట్లు, ఆ నగదు తిరిగి చెల్లించే విషయమై ఇద్దరి మధ్య కొంతకాలంగా వివాదం కొనసాగుతున్నట్లు వెల్లడైంది. ఈ నేపథ్యంలో నిందితుడు పథకం ప్రకారం ఈ నెల 11వ తేదీ రాత్రి సుమారు 9.30 గంటల సమయంలో రవిచంద్రను మోటార్ సైకిల్‌పై తీసుకెళ్లి కలువల నాగారం గ్రామ శివారులో అతనిపై దాడి చేసి, బెల్టుతో గొంతు బిగించి హత్య చేసినట్లు దర్యాప్తులో గుర్తించారు. ఈ కేసులో భాగంగా బుధవారం (14.10.2026) నిందితుడు మహమ్మద్ ఇమ్రాన్‌ను అతని ఇంటి వద్ద పోలీసులు అరెస్ట్ చేశారు. హత్యకు ఉపయోగించిన మోటార్ సైకిల్‌తో పాటు రెండు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం నిందితుడిని జ్యుడీషియల్ రిమాండ్ నిమిత్తం న్యాయస్థానానికి తరలించారు. ఈ కేసులో తదుపరి దర్యాప్తు కొనసాగుతోంది.

# స్థల వివాదంలో కుల బహిష్కరణ



**కామారెడ్డి జిల్లా ప్రతి నిధి:అక్టోబర్ 14(పోరు తెలంగాణ న్యూస్:) :** కుల పెద్దల తీర్పుతో ఓ కుటుంబం సామాజిక బహిష్కరణకు గురైందంటూ బాధితుడు ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. స్థలం వివాదం కాస్తా కుల బహిష్కరణ వరకు వెళ్లిందని ఆరోపిస్తున్నాడు. పండుగలు, శుభ, అశుభ కార్యక్రమాలకు తమ కుటుంబాన్ని పిలవడం లేదని వాపోతున్నాడు. అధికారులకు ఫిర్యాదు చేసినా న్యాయం జరగడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్న ఈ ఘటన కామారెడ్డి జిల్లా రామారెడ్డి మండలంలో చోటుచేసుకుంది. కామారెడ్డి జిల్లా రామారెడ్డి గ్రామానికి చెందిన దర్నీ పోచయ్య తనకు కేటాయించిన ఇంట్లో నివాసం ఉంటున్నాడు. పక్కనే నివసించే రెండు కుటుంబాలతో స్థలం, దారి విషయంలో గత కొంతకాలంగా వివాదం కొనసాగుతోందనీ. ముగ్గురు కుటుంబాలకు ఒకే దారి ఉండగా, తన రాకపోకలకు అడ్డుగా గోడ నిర్మించారని పోచయ్య ఆరోపిస్తున్నాడు. ఇంటి వద్ద బాత్‌రూమ్ నిర్మించుకోవడానికి సైతం అడ్డుకున్నారని తెలిపాడు. ఈ విషయంపై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, కుల పెద్దల సమక్షంలో మాట్లాడుకోవాలని సూచించినట్లు బాధితుడు పేర్కొన్నాడు. అయితే కుల పెద్దల సమక్షంలో జరిగిన చర్చల్లో ఏకపక్షంగా వ్యవహరించి తనకు 20 వేల జరిమానా విధించారని ఆరోపించాడు. అప్పటి నుంచి తమ కుటుంబాన్ని కులంలో జరిగే పండుగలకు, శుభ, అశుభ కార్యక్రమాలకు పిలవడం లేదని ఆవేదన వ్యక్తం చేశాడు. కుల పెద్దలకు ఎన్నిసార్లు విన్నవించినా పట్టించుకోవడం లేదని తెలిపాడు. ఈ నెల 5వ తేదీన స్థానిక తహసీల్దార్ పోలీస్ స్టేషన్లో కార్యాలయంలో ఫిర్యాదు చేసినప్పటికీ స్పందన లేదని ఆరోపించాడు. తమ కుటుంబాన్ని సామాజికంగా బహిష్కరించిన వారిపై విచారణ జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని దర్నీ పోచయ్య అధికారులను కోరుతున్నాడు.

# ఇందిరమ్మ లబ్ధిదారులకు నూతన వస్త్రాలు అందజేసిన మాజీ జెడ్పిటిసి తీగల తిరుమల్ గౌడ్ సర్పంచ్ ఐరెని నరసయ్య





**కామారెడ్డి జిల్లా ప్రతి నిధి:అక్టోబర్ 14(పోరు తెలంగాణ న్యూస్:) :** దోమకొండ మండల కేంద్రంలో మంగళవారం ఇందిరమ్మ గృహ ప్రవేశానికి హాజరై అందే పుష్ప- అశోక్, రాజమణి-రాజనర్సుదంపతులకు నూతన వస్త్రాలను మాజీ జెడ్పిటిసి తీగల తిరుమల గౌడ్ సర్పంచ్ ఐరెని నరసయ్యలు అందజేశారు ఈ సందర్భంగా మాజీ జెడ్పిటిసి తిరుమల్ గౌడ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి సీతక్క, ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ, సహకారంతో దోమకొండ మండలానికి 122 ఇందిరమ్మ ఇండ్లు మంజూరైనట్లు తెలిపారు. కార్యక్రమంలో దోమకొండ సింగిల్ విండో చైర్మన్ అనంతరెడ్డి కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు సీతారాశీ మదు ఇందిరమ్మ కమిటీ సభ్యులు నర్సింలు, సంతోష్, చేయూత సహకార సంఘం అధ్యక్షుడు బత్తిని సిద్ధరాములు మాజీ ఎంపీటీసీ నల్లపు శ్రీనివాస్ , మాజీ కోఆప్షన్ సభ్యులు షమ్మీ తదితరులు పాల్గొన్నారు.

# వాడి గ్రామంలో భూముల రి సర్వే పై జాయింట్ కలెక్టర్ పర్యవేక్షణ




**పోరు తెలంగాణ ప్రతినిధి (భూమేశ్వర్) :** వేల్పూరు మండలంలోని వాడి గ్రామంలో భూభారతి భూముల రిసర్వే నిర్వహించారు. సందర్భంగా జాయింట్ కలెక్టర్ అభిజ్ఞాన్ మాల్వియా, తహసిల్దార్ అనిరుద్, పర్యవేక్షణ చేపట్టారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గోలి రమ్య, ఉప సర్పంచ్ గోలి లింబాద్రి, జిపిఓ మోహన్, కార్యదర్శి రాజేష్, సర్వేయర్ లు, వీడిసి సభ్యులు, మల్లేష్, సాయి రెడ్డి, శివలింగం, గంగారం,దెబ్బడి మల్లేష్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# చెంగల్ గ్రామంలో 40 వేల విలువ చేసే సీఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ



**పోరు తెలంగాణ ప్రతినిధి (భూమేశ్వర్) :** భీంగల్ మండలంలోని చెంగల్ గ్రామంలో లబ్దిదారులు మొండెల లక్ష్మి కి 40 వేల విలువ గల సీఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ చేశారు.ఇందుకు సహకరించిన టీజీఎండిసి చైర్మన్ ఈరవత్రి అనిల్ కి, కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దూమాల మమత,రాజు, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆర్మూర్ రవి, ఏఎంసీ డైరెక్టర్ నర్సాపురం జీవన్, సీనియర్ నాయకులు రాజేశ్వర్, రమేష్,వసంత్,నర్సయ్య,శంకర్, ఆనంద్ గౌడ్,బాబా గౌడ్, ప్రశాంత్ గౌడ్, ప్రశాంత్,లింబాద్రి,పాల్గొన్నారు.